సాక్షి 24|7
తూర్పుగోదావరి
శుక్రవారం
5-1-2018

మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా సందడి




మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా 2017 ఎస్మావలోడర్ గురువారం రాత్రి కాకినాడలో గురువారం సందడి చేశారు. తెలుగు ట్రెడిషనల్ సోషల్ ఈవెంట్ సంస్థ కాకినాడలో నిర్వహిస్తున్న ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆమె ఇక్కడకు వచ్చారు.

రూ. 9 కోట్ల స్థలంపై కన్ను

- కాకినాడలో అధికార పార్టీ నేతల భూదందా
- బలవంతంగా లాక్కునేందుకు యత్నం
- ఎమ్మెల్యే అనుచరులమంటూ దౌర్జన్యం
- ప్రశ్నించిన బాధితులపై దాడి





ఆక్రమణకు యత్నిస్తున్న స్థలంలో కూల్చిన కట్టడాలు

కాకినాడ, సాక్షి ప్రతినిధి: జిల్లా కేంద్రమైన కాకినాడ – కొవ్వూరు రోడ్డులో ఏడేళ్ల కిందట కోట్ల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన పేదల భూమిపై టీడీపీ పెద్దల కన్నుపడింది. ఎవరైతే అప్పట్లో భూముల కొనుగోలుకు మధ్యవర్తిగా వ్యవహరించారో వారే ఇప్పుడు బ్రోకర్లుగా అవతారమెత్తారు. కమీషన్లు తీసుకుని భూములు కొనుగోలు చేయించారు. అంతా అయిపోయాక అవే భూములను కాజేసేందుకు ఈ బ్రోకర్లే ఎమ్మెల్యే మనుషులమంటూ భూములపైకి వచ్చారు. అడ్డుకున్న వారిపై దాడికి దిగారు. అసైన్డ్ భూములంటూ అధికారులతో సంబంధం లేకుండానే ఖాళీ చేయించేందుకు దౌర్జన్యం చేస్తున్నారు. జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోకపోవడంతో కోట్లాది రూపాయలు పెట్టి భూములు కొనుగోలు చేసిన బాధితులంతా లబోదిబోమంటున్నారు.

- మిగతా 2లో▸

» అదే నిరసనల జోరు



ప్రజా సమస్యలు చెబుతుండగా మైక్ లాక్కోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం రూరల్ కో ఆర్డినేటర్ ఆకుల వీర్రాజు

జిల్లాలో మూడో రోజు గురువారం 'జన్మభూమి–మా ఊరు' సభల్లో అవే నిరసనలు కొనసాగాయి. పెద్దాపురం మండలం కట్టమూరులో జనం నిలదీయగా...రాజమహేంద్రవరం రూరల్ మండలం కొంతమూరులో వైఎస్సార్‌సీపీ రూరల్ కో–ఆర్డినేటర్ ఆకుల వీర్రాజు ప్రశ్నించగా పోలీసులతో బయటకు పంపించేశారు. కడియంలో జరిగిన సభలో సర్పంచి గిరజాల రామకృష్ణ తులసి అసంతృప్తి వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం నగరం 31వ డివిజన్‌లో 'ఇళ్లు కేటాయించా'లంటూ ప్లకార్డులతో జనం నినాదాలు చేశారు. చింతూరులోనూ అదే పరిస్థితి.

» మోదీ, బాబు పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

- ప్రజా పోరాటాలకు సీపీఎం అండగా ఉంటుంది
- నగరంలో భారీ ప్రదర్శన
- ఆకట్టుకున్న గిరిజన నృత్యాలు -10లో



రాజమహేంద్రవరంలో సీపీఎం ర్యాలీలో థింసా నృత్యం చేస్తున్న గిరిజనులు

రూ.9 కోట్ల స్థలంపై కన్ను

మొదటి పేజీ తరువాయి

అసైన్డ్ భూమంటూ అక్కడి లబ్ధిదారులను బలవంతంగా ప్రైవేటు సైన్యంతో ఖాళీ చేయించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇదే వ్యక్తి గత ఏడాది లే అవుట్ వేస్తామని, ఇతర అభివృద్ధి పనులు చేపడతామని, రెగ్యులర్ చేయిస్తామంటూ ఒక్కో వ్యక్తి నుంచి రూ.రెండు లక్షలకుపైగా వసూళ్లు చేశాడు. దాంతో సంతృప్తి చెందని ఆ పచ్చనేత ఏకంగా రూ.9 కోట్లు విలువైన భూ మిపై కన్నేశాడు. తారకరామా నగర్ ప్రాంతంలోని సర్వే నెంబర్ 20/2ఎలో సుమారు మూడు ఎకరాల భూమిని ఎమ్మెల్యే అనుచరునిగా చెలామణి అవుతున్న శ్రీనివాసరావు అనే వ్యక్తి 60 మందితో లేఅవుట్లోని భూమిని కొనుగోలు చేయించాడు. ఒక్కొక్కరికి 182 చదరపు గజాలు చొప్పున విభజించి ఒక్కో ప్లాట్‌కు రూ.2.5 లక్షలు నుంచి రూ.6 లక్షలు వరకు ఆ భూములకు ధర నిర్ణయించి రిజిస్ట్రేషన్లు కూడా చేయించాడు. ఆ తరువాత ఆర్థిక పరిస్థితులు అనుకూలించక కొంత మంది ఆ స్థలాలను వేరొకరికి అమ్మడం, కొత్త వ్యక్తులు కొనడం జరుగుతూ వస్తోంది. దాదాపు ఆరేళ్లుగా పక్కా రిజిస్ట్రేషన్లతో లబ్ధిదారుల స్థలాలను స్వాధీనం చేసుకుని చిన్నపాటి షెడ్లు వేసుకుని నివాస యోగ్యానికి అనుకూలంగా మలుచుకుంటున్నారు.

లేఅవుట్ పేరుతో రూ.2 కోట్లు స్వాహా

సుమారు మూడు ఎకరాల్లోని ఈ స్థలాన్ని చదును చేయాలని, మక్కురాళ్లు వేయాలని, లే అవుట్ చేయించాలని, ఇందుకు భారీగా ఖర్చవుతుందంటూ ఒకప్పుడు వీరందరితో స్థలాలను కొనుగోలు చేయించిన వ్యక్తి చెప్పడంతో అప్పులు చేసి మరీ లబ్ధిదారులు సొమ్ములు చెల్లించారు. పైగా ఇదంతా అసైన్డ్ భూమిగా తేలిందని, దీన్ని రెగ్యులర్ చేయించడంతోపాటు ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, టౌన్‌ప్లానింగ్ అధికారులకు లక్షల్లో మామూళ్లు ఇవ్వకపోతే పని జరగదని చెప్పడంతో ప్లాట్ యజమానులు చేసేదిలేక సొమ్ములు చేతిలో పెట్టారు. తీసుకున్న సొమ్ము స్వాహా చేసి ఇప్పుడు సదరు వ్యక్తి ప్లేట్ ఫిరాయించడంతో లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు.

అసైన్డ్ భూమిగా చెబుతూ....

లక్షలు పోసి స్థలం కొనడమేకాక, రెగ్యులరైజేషన్, లే అవుట్ల కోసం సొమ్ములు చెల్లించాక ఇప్పుడు కథ అడ్డం తిరగడంతో లబ్ధిదారులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. అకస్మాత్తుగా అధికారపార్టీకి చెందిన ఓ పది మంది తెరపైకి వచ్చి స్థల యజమానులతో బేరం పెట్టారు. ఒక్కొక్కరికి 72 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఇప్పిస్తామని, తక్షణమే ఇక్కడి నుంచి ఖాళీ చేయాలంటూ హుకుం జారీ చేశారు. దీంతో భయపడిన సగం మంది వారితో వివాదానికి వెళ్లలేక రాజీపడి వారు చెప్పే ప్రతిపాదనకు అంగీకరించారు. మరో 20 మంది మాత్రం ఇదెక్కడి న్యాయమంటూ ఎదురుతిరిగారు. కొందరు న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించి 'స్టే' పొందారు.

ఈసీల్లోనూ లబ్ధిదారుల పేర్లే...

అసైన్డ్ భూమంటూ కబ్జాదారుల వాదనల్లో పసలేదని లబ్ధిదారులు వాదనను బట్టి తెలుస్తోంది. రిజిస్ట్రేషన్ చేయించుకున్న నాటి నుంచి ఇప్పటి వరకు ఈసీల్లో కూడా బాధితుల పేర్లే కనిపిస్తున్నాయి. దీని ఆధారంగా కొనుగోలు భూములను ఒకరిద్దరు అమ్మడం, కొనడం కూడా చేసేశారు.

బలవంతంగా ఖాళీ చేసే యత్నం...

ఎదురుతిరిగిన వారిపై పచ్చదండు దండెత్తింది. ఓ పదిమందితో ఆ స్థలంలోని షెడ్లను బలవంతంగా కూల్చేశారు. ప్రతిఘటించినా ఫలితం లేకపోయింది. ఇదేమిటని ప్రశ్నించిన ఓ స్థల యజమాని వీరభద్రాచారిపై దాడికి యత్నించగా అడ్డుపడ్డ అతని భార్య జయలక్ష్మి చెయ్యి విరిగింది. దాడులకు దిగినవారంతా అధికార పార్టీకి చెందిన అనుచరులమని చెబుతున్నారు. రెవెన్యూ అధికారులు పురమాయింపుతోనే తాము స్థలాలను ఖాళీ చేయిస్తున్నామంటూ లబ్ధిదారులతో చెబుతున్నారు. అయితే అక్కడ రెవెన్యూ సిబ్బంది ఎవరూ లేకపోయినా వీరే దౌర్జన్యంగా షెడ్లు తొలగించడం అనుమానాలకు తావిస్తోంది.

దాడి చేసిన వారిపై కేసు...

తమపై దాడిచేసిన వారిపై స్థల యజమానులు కేసులు కూడా పెట్టారు. కాకినాడ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు అనుచరులుగా చెప్పుకుని శ్రీనివాసరావు, నాగకుమారి, పేర్రాజు, రామకృష్ణ, రాజు, శేఖర్, శ్రీను తదితరులు తమ స్థలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించడంతోపాటు దాడులు చేస్తున్నారని, దీనిపై ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం జరగకపోవడంతో బాధితులంతా స్థలం వద్దే శిబిరం ఏర్పాటు చేసుకుని నిరసన తెలియజేస్తున్నారు.



తమ స్థలాన్ని ఆక్రమిస్తున్నారని గోడు వ్యక్తం చేస్తున్న బాధితులు

దౌర్జన్యం చేసి గాయపరిచారు...



మా స్థలాన్ని బలవంతంగా ఖాళీ చేయించేందుకు ప్రయత్నించారు. అడ్డుకున్న నా భర్తపై దాడిచేశారు. ప్రశ్నించిన నాపై కూడా దౌర్జన్యం చేసి కర్రలతో కొట్టారు. దీంతో చెయ్యి విరిగింది. లక్షలు ఖర్చు చేసి స్థలం కొనుగోలు చేశాం. రిజిస్ట్రేషన్లు కూడా చేయించుకున్నాం. మాపై ఇదెక్కడి దౌర్జన్యం.

– ర్యాలి విజయలక్ష్మి, బాధితురాలు

రక్షణ కల్పించాలి



మా స్థలాలకు, మాకు పూర్తి రక్షణ కల్పించాలి. అధికార పార్టీ నేతల దౌర్జన్యం చేయడంతో దిక్కు తోచడం లేదు. పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారికి ప్రభుత్వమే తగిన న్యాయం చేయాలి. నిజంగా ఇది ప్రభుత్వ భూమే అయితే సొమ్ములు చెల్లించి కొన్నందున రెగ్యులరైజేషన్ చట్టం ప్రకారం ఆ స్థలంపై పూర్తిహక్కులు మాకే కల్పించాలి.

– వెంపాడ దుర్గ, బాధితురాలు

భూమిని కబ్జా చేసేందుకే దాడులు



ఎమ్మెల్యే కొండబాబు మనుషులమంటూ మాపై దౌర్జన్యం చేస్తున్నారు. డబ్బుపోసి కొన్నాం. నిజంగా ప్రభుత్వ భూమే అయితే మాకు రిజిస్ట్రేషన్లు ఎలా చేయించారు. రిజిస్ట్రేషన్ శాఖ ఈసీల్లో కూడా ఏడేళ్లుగా లబ్ధిదారుల పేర్లే కొనసాగుతున్నాయి. అలాంటప్పుడు ప్రభుత్వ భూమంటూ ప్రైవేటు వ్యక్తుల దౌర్జన్యంపై కలెక్టర్, ఎస్పీ చర్యలు తీసుకోవాలి.

– కలవ దుర్గ, బాధితురాలు

రెవెన్యూశాఖ దృష్టికి తీసుకెళ్లాం

భూ వివాదంపై తమకొచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నాం. రెవెన్యూకు సంబంధించిన వివాదం కావడంతో అర్బన్ తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లాం. వారిచ్చే నివేదికను బట్టి తదుపరి చర్యలు తీసుకుంటాం.

– డి.రామారావు, ఎస్ఐ, ఇంద్రపాలెం

ఖాళీ చేయాలని ఎవరికీ చెప్ప లేదు

ఆ భూములపై స్పష్టత లేదు. పరిశీలించాక నిర్ణయం తీసుకుంటాం. కానీ,స్థలంలో ఉన్న యజమానులను ఖాళీ చేయమని తామెవరిని పురమాయించలేదు. భూవివాదానికి సంబంధించి ఇంద్రపాలెం పోలీసుల నుంచి లేఖ అందింది. పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటాం.

– బాలసుబ్రహ్మణ్యం, అర్బన్ తహసీల్దార్, కాకినాడ.

సత్తెన్న హుండీ ఆదాయం రూ.1.26 కోట్లు

• 2018లో తొలిసారిగా స్వామివారి హుండీ ఆదాయం లెక్కింపు • హుండీల ద్వారా పాత వేయి, 500 నోట్లు రూ.40 వేలు



స్వామివారి హుండీ ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది



సిబ్బంది లెక్కించిన హుండీ ఆదాయంలో కొంత భాగం టేబుల్ మీద సర్దిన దృశ్యం

అన్నవరం (ప్రత్తిపాడు): సిరి సంపదల్లో దశాబ్దాలుగా దూసుకు వెళ్తున్న రత్నగిరివాసుడు శ్రీ సత్యదేవుని హవా 2018లో తొలిసారిగా గురువారం స్వామివారి హుండీ ఆదాయం లెక్కించగా రూ.1,26,26,185 వచ్చింది. గత నవంబరు 27న స్వామివారి హుండీలను తెరిచి లెక్కించారు. మళ్లీ 38 రోజుల తరువాత గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ స్వామివారి నిత్యకల్యాణ మండపంలో ఈ హుండీ ఆదాయాన్ని సిబ్బంది లెక్కించారు. గత నెల రోజులుగా స్వామివారి ఆలయానికి పెద్దగా భక్తులు రాకపోయినా హుండీ ఆదాయం మాత్రం గణనీయంగా రావడం విశేషం.

కరెన్సీ రూ.1,19,30,658...చిల్లర రూ.6,95,527

స్వామివారి హుండీ ఆదాయంలో కరెన్సీ నోట్లు విలువ రూ.1,19,30,658 కాగా, చిల్లర రూ.6,95,527. వీటితోపాటు బంగారం 133 గ్రాములు, వెండి 780 గ్రాములు లభించాయి. అమెరికా డాలర్లు 706, సింగపూర్ డాలర్లు 15, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఒమెన్ కరెన్సీ 200, కెనడా డాలర్లు 50, మలేషియా రిమ్స్ పది, ఇంగ్లాండ్ పౌండ్స్ 20 లభించాయని దేవస్థానం ఈఓ ఎం.జితేంద్ర తెలిపారు. స్వామివారికి హుండీల ద్వారా వచ్చిన కరెన్సీ నోట్లలో రూ వంద, రూ.పది నోట్లే 70 శాతానికిపైగా ఉన్నాయి.

రద్దయి ఏడాది దాటినా ఇంకా పాతనోట్లే...

రద్దయిన రూ.వేయి నోట్లు 11, రూ.500 నోట్లు 58 (విలువ రూ.40,000) హుండీల్లో ప్రత్యక్షమయ్యాయి. అయితే ఈ నోట్లను గత ఏడాది మార్చి తరువాత రిజర్వ్ బ్యాంక్ తీసుకోవడం లేదు. అయినప్పటికీ గత పది నెలలుగా వచ్చిన పాత నోట్లు సుమారు. రూ.11 లక్షలు దేవస్థానం ట్రెజరీలో ఉన్నాయి. గురువారం వచ్చిన నోట్లను కూడా వాటితో జమ చేసి భద్రపర్చుతామని అధికారులు తెలిపారు.

బ్లాక్ రాజకీయాలకే కొమ్ముకాస్తున్న ప్రభుత్వాలు

మంత్రి మల్లాడి ధ్వజం

కాకినాడ రూరల్:

మత్స్యకారులకు ఎన్నికలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడే వారికే ప్రభుత్వాలు కొమ్ముకాస్తున్నాయని పుదుచ్చేరి ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి కృష్ణారావు విమర్శించారు. మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న నినాదంతో గురువారం జిల్లావ్యాప్తంగా మత్స్యకారులు తరలివచ్చి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా పోరాటం ఫలితంగా బిల్లును పార్లమెంటు వరకూ తీసుకెళ్లామన్నారు. కొంతమంది సహకరించకపోవడంతో బిల్లు అగిపోయిందన్నారు. దీనిపై మళ్లీ పోరాటం చేసి మత్స్యకారులను ఎస్టీ జాబితా కలిపే విధంగా ఉద్యమాన్ని ఉద్ధృతం చేయనున్నట్లు తెలిపారు. ఇదే డిమాండ్‌తో ఈ నెల 9, 10 తేదీల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీని ఎంపీలతోపాటు మత్స్యకార పెద్దలతో కలసి వెళ్లి తమ డిమాండ్లను వివరించనున్నట్టు మల్లాడి తెలిపారు. మత్స్యకారులకు 50 ఏళ్లకే పింఛన్లు, వేట నిషేధ సమయంలో భృతి ఇస్తామన్నారు...ఆ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. జాతీయ మత్స్యకార నాయకురాలు కర్రి పద్మశ్రీ, ఎస్టీ సాధన సమితి జాతీయ నాయకుడు కర్రి చిట్టిబాబు మాట్లాడుతూ మత్స్యకార పిల్లలకు తీరప్రాంతాల్లో ఓ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయాలని, రిలయన్స్ జీఎస్‌పీసీ కంపెనీల డ్రిల్లింగ్ ఆపరేషన్ వల్ల మత్స్యసంపద నశించిపోతోందని, ఫలితంగా మత్స్యకారులు జీవనోపాధి కోల్పోతున్నారన్నారు. ఈ ఆందోళనలో మత్స్యకార నాయకులు బడే గోవిందు, బొడ్డు సత్యనారాయణ, కర్రి నారాయణరావు, మల్లాడి రాజేంద్రప్రసాద్, బలసాడి ఇందిర, విశ్వనాధపల్లి శ్రీనివాసరాజు, కొల్లు శ్రీనివాసరావు, ఎరిపల్లి సత్యవేణి, పెసింగి ఆదినారాయణ, బందన హరి, చోడిపల్లి సతీష్, గంటసాల వెంకటలక్ష్మి, మాత రాజు, కాలాడి జయన్నారాయణ, పెమ్మాడి బాబూరావు, కాటాడి జానకీరామ్, చోడిపల్లి శ్రీనివాస్, ఎరిపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి ర్యాలీగా వస్తున్న మత్స్యకారులు



కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మంత్రి మల్లాడి, కర్రి పద్మశ్రీ తదితరులు



టార్గెట్ మౌజన్స్!

- ఆందోళన రేకెత్తిస్తున్న వరుస దాడి ఘటనలు
- ఖురాన్ కాల్చివేస్తూ రెచ్చగొట్టేందుకు ఆగంతకుల యత్నాలు
- సంయమనం పాటిస్తున్న ముస్లింలు
- పోలీసులకు సవాల్ విసురుతున్న వరుస ఘటనలు

మౌజన్ ఫరూఖ్ హత్యకేసులో నిందితుడు మణిరత్నంను పోలీసులు అరెస్టు చేశారు. మసీదులో చోరీకి పాల్పడే సమయంలో అక్కడ నిద్రిస్తున్న మౌజన్ ఫరూఖ్‌ను అనంతపురం జిల్లా గుంతకల్లుకు చెందిన పాతనేరస్తుడు మణి హత్య చేసినట్టు అర్బన్ జిల్లా పోలీసులు చెబుతున్నారు. ఇంత వరకు బాగానే ఉంది. అయినా రాజమహేంద్రవరం నగరంలో మరికొంత మంది మౌజన్ల లక్ష్యంగా ఆగంతకులు చెలరేగిపోతున్నారు. పవిత్ర ఖురాన్‌లు దహనం చేస్తున్నారు. అయితే ఇవి ఎవరు చేస్తున్నారు? ఎందుకు చేస్తున్నారు? మౌజన్ హత్యకేసును పోలీసులు పక్కదోవ పట్టించారా? అసలేం జరుగుతుందనేది ప్రస్తుతం నగరంలో హాట్ టాపిక్‌గా మారింది.



కాలి ఉన్న మౌజన్ మహ్మద్ మున్నీరు ఇస్లాం ఇంటి గుమ్మం కర్టన్



మౌజన్ ఇంటి పెరటిలో ఖురాన్ కాల్చివేసిన ప్రాంతం

సాక్షి, రాజమహేంద్రవరం:

రాజమహేంద్రవరం నగరంలో మసీదు మౌజన్ (చిన్నగురువు)లపై దాడులు, ఖురాన్ కాల్చి వేత ఘటనలు నగర ప్రజల్లో ఆందోళన రేకెత్తిస్తున్నాయి. వారం రోజుల వ్యవధిలో నగరంలో జరిగిన రెండు ఘటనలతో ముస్లింలో అభద్రతాభావం నెలకొంది. నగరంలో అలజడి సృష్టించేందుకు అగంతకులు పక్కా ప్రణాళికతోనే ఇలా చేస్తున్నారన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. గత శుక్రవారం లాలాచెరువు సమీపంలోని బత్తిన నగర్ మసీదులో మౌజన్ హత్య నుంచి గురువారం జాంపేట ఖురీషి మసీదు మౌజన్ ఇంటిపై దాడి వరకు జరిగిన ఘటనలు కావాలనే కొందరు పథకం ప్రకారం ఇలా చేసినట్టు స్పష్టం చేస్తున్నాయి.

మౌజన్ హత్య తర్వాత..

లాలాచెరువు సమీపంలోని బత్తిన నగర్ మసీదు మౌజన్ మహ్మద్ ఫరూఖ్(67) గత శుక్రవారం తెల్లవారుజామున హత్యకు గురైన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఖురాన్, ఏసీ, గ్రంథాలు కాల్చివేశారు. ఈ ఘటనపై విచారణ చేసిన పోలీసులు అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణం శ్రీలంక కాలనీకి చెందిన మణిరత్నం అలియాస్ మణిని ఈ నెల ఒకటో తేదీ(సోమవారం)న అనంతపురం జిల్లా ఉరవకొండలో గుంతకల్లు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదే రోజు రాజమహేంద్రవరం అర్బన్ పోలీసులకు అప్పగించారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు అమరావతిలో విలేకర్ల సమావేశంలో వెల్లడించిన విషయం తెలిసిందే. అదే రోజు అర్ధరాత్రి జాంపేట ఖురీషి మసీదు మౌజన్ మహ్మద్ మున్నీరు ఇస్లాం ఇంటి ఆవరణలో గుర్తు తెలియని దుండగులు ఖురాన్‌ను కాల్చి, అందులోని ప్రతులను ఇంటి చుట్టూ చెల్లాచెదరుగా పడేశారు. ఈ విషయం వెంటనే వెలుగులోకి రాలేదు. ఇలా చేయడం వల్ల అగంతకులు ప్రభుత్వానికి, పోలీసులకు లాలాచెరువు బత్తిన నగర్ మసీదు వ్యవహారం విచారణపై ఓ సందేశం పంపినట్టు స్పష్టమవుతోంది. బుధవారం మౌజన్ హత్య కేసులో నిందితుడంటూ పాతనేరస్తుడు మణిరత్నంను పోలీసులు విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఈ నేపథ్యంలో అగంతకులు మరుసటి రోజు గురువారం జాంపేట మసీదు మౌజన్ మహ్మద్ మున్నీరు ఇస్లాం ఇంటి గుమ్మం కర్టెన్‌కు నిప్పు పెట్టారు. మణిరత్నంను అదుపులోకి తీసుకున్న సమయంలో ఖురాన్‌ను కాల్చి వేసినా వెలుగులోకి రాకపోవడంతో అతడి అరెస్ట్ చూపిన మరుసటి రోజు వేకువజామునే అగంతకులు మరో ఘటనకు పాల్పడి మరో బలమైన సందేశాన్ని పంపినట్టుగా జరిగిన ఘటనలను ప్రజలు విశ్లేషిస్తున్నారు.

ఘటన తర్వాత చర్యలేవీ..?

లాలాచెరువు బత్తిన నగర్ మసీదు ఘటన తర్వాత సంయమనం పాటించిన ముస్లింలు నిందితులను అరెస్ట్ చేయడంతోపాటు మరోసారి ఇలా జరుగకుండా మసీదుల వద్ద పటిష్ట చర్యలు చేపట్టాలని శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. మూడు రోజుల్లోనే నగరంలోని మసీదుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే వారం రోజులు గడుస్తున్నా ప్రభుత్వ హామీ అమలు కాలేదు. కాబట్టే తాజాగా జాంపేట ఘటన జరిగిందని ముస్లిం పెద్దలు, మసీదుల కమిటీలు నేతలు భావిస్తున్నారు. బుధవారం రహమత్‌నగర్ మసీదు కార్యదర్శి అబీద్ జాంపేటలో విలేకర్లతో మాట్లాడుతూ చెప్పిన మేరకు ప్రభుత్వం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఉంటే ఈ ఘటన జరిగి ఉండేది కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, పోలీసులు ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అగంతకులు నగరంలోనే ఉన్నారా..?

బుధవారం జరిగిన ఘటన పక్కా ప్రణాళిక ప్రకారమే జరిగినట్టు తెలుస్తోంది. తెల్లవారుజామున ఐదుగంటలకు మౌజన్ ఇంటి గుమ్మం కర్టెన్‌ను ఎవరూ లేని సమయంలో చూసి నిప్పు పెట్టారంటే ముందుగానే అక్కడ రెక్కీ నిర్వహించినట్టు అర్థమవుతోంది. సోమవారం రాత్రి మౌజన్ ఇంటి ప్రాంగణంలో ఖురాన్ కాల్చి కారులో పరారవ్వడం, రెండు రోజుల తర్వాత గురువారం ఉదయం మళ్లీ మౌజమ్ ఇంటి గుమ్మం కర్టెన్‌కు నిప్పు పెట్టారంటే ముందుగానే పథకం ప్రకారం చేసినట్టు తెలుస్తోంది. నగరం నడిబొడ్డున జాంపేటలోని ముస్లింలు నివసించే ప్రాంతంలో ఇలా చేయడం ద్వారా తమ ఉద్దేశాన్ని అగంతకులు వెల్లడిస్తున్నట్టుగా పరిస్థితులున్నాయి.

హత్యకేసు నిందితుడిని తారుమారు చేసిన ప్రభుత్వం

ప్రభుత్వంపై మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ విమర్శ



విలేకర్ల సమావేశంలో హర్షకుమార్

తాడితోట(రాజమహేంద్రవరం): నగరంలోని బత్తిన నగర్ మసీదులో మౌజాన్ మహ్మద్ ఫరూక్ దారుణ హత్య కేసులో టీడీపీ ప్రభుత్వం నిందితుడిని తారు మారు చేసిందని మాజీ ఎంపి జీవీ హర్ష కుమార్ విమర్శించారు. గురువారం రాజమహేంద్రవరం రాజీవ్ గాంధీ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మౌజాన్ హత్య కేసులో నిందితుడిని ప్రభుత్వం తారుమారు చేసిందని ఆరోపించారు. ఎస్పీ బుధవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో చెప్పినవన్నీ అబద్దాలేనని ఆయన అభివర్ణించారు. ఒక మసీదులో మౌజన్ దారుణ హత్య జరిగితే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడంలో వివక్ష చూపించిందని పేర్కొన్నారు. పోలీసులు ప్రవేశపెట్టిన మణిరత్నంను చూస్తుంటే అతడే ఈ కేసులో నిందితుడు అని నమ్మలేకపోతున్నామని అన్నారు. ఎవరినో తీసుకువచ్చి నిందితుడిగా చూపిస్తున్నట్టు ఉందని ఆయన అన్నారు. పోలీసులు కేసు విచారణ పూర్తి చేయకుండానే ముఖ్యమంత్రి స్థాయిలో ఈ కేసు వివరాలను లీక్ ఇవ్వడం బట్టి చూస్తే పై స్థాయిలోనే ఈ కేసు నీరుగార్చే ప్రయత్నం జరిగినట్టు కనిపిస్తుందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పాలనలో దళితులకు, మైనార్టీల పై దాడులు ఎక్కువయ్యాయని అన్నారు. మౌజన్ హత్య నేపథ్యంలో మసీదల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పినా జాంపేటలో ఉద్రిత్తలకు దారి తీసేలా మరో సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జి.వి. శ్రీరాజ్, వరిగటి కిరణ్ లు పాల్గొన్నారు.

అనుమానాలొద్దు..

- అన్ని ఆధారాలు నిర్ధారించుకున్నాకే నిందితుడి అరెస్టు
- ముస్లిం మత పెద్దలతో అర్బన్ ఎస్పీ రాజకుమారి
- మసీదులు, మదర్సాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు



ముస్లిం మత పెద్దలనుద్దేశించి మాట్లాడుతున్న ఎస్పీ బి.రాజకుమారి

రాజమహేంద్రవరం క్రైం: అన్ని ఆధారాలు నిర్ధారించుకున్న తరువాతే నిందితుడిని అరెస్ట్ చేశామని అర్బన్ జిల్లా ఎస్పీ బి.రాజకుమారి పేర్కొన్నారు. గురువారం రాజమహేంద్రవరం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో నగరంలోని ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ(పీస్ కమిటీ) సమావేశం నిర్వహించారు. సబ్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మౌజన్ మహ్మద్ ఫరూఖ్ హత్య కేసులో నిందితుడిని అరెస్ట్‌పై ముస్లిం మతపెద్దలు పలు సందేహాలు వ్యక్తం చేశారు. పట్టుబడ్డ నిందితుడు పీలగా ఉన్నాడని, మృతుడు బలమైన వ్యక్తని, హత్యకు ముందు రెండు గంటలు లాలా చెరువులోని ఓ బార్‌లో మద్యం సేవించిన వ్యక్తి మసీదు గోడలు ఎలా ఎక్కిలోపలికి ప్రవేశించి బలమైన మౌజన్‌ను హత్య చేస్తాడని అధికారులను ప్రశ్నించారు. మసీదులు, మదర్సాల వద్ద మఫ్టీలో పోలీసులను ఉంచాలని వారు ఎస్పీకి సూచించారు.

అన్ని ఆధారాలు నిర్ధారించుకున్నాకే అరెస్ట్

ఈ కేసులో అన్ని ఆధారాలు నిర్ధారించుకున్నాకే నిందితుడిని అరెస్ట్ చేశామని అర్బన్ జిల్లా ఎస్పీ బి.రాజకుమారి పేర్కొన్నారు. గతేడాది డిసెంబర్ 29న హత్య జరిగిన రోజు నుంచి దర్యాప్తు చేశామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీసు ఉన్నతాధికారులు, సీఐడీ విభాగం , విజయవాడ, హైదరాబాద్, విశాఖపట్నం నుంచి క్లూస్ టీమ్‌లు, ఫింగర్ ప్రింట్స్ టీమ్‌లు వచ్చాయని తెలిపారు. నిందితుడికి చిన్న మొత్తాలకు రూ 500, రూ.600లకు కూడా హత్యలు చేసిన నేర చరిత్ర ఉందని తెలిపారు. అతడిపై గుంతకల్లులో రెండు హత్య కేసులు ఉన్నాయని వివరించారు. నిందితుడు రాజమహేంద్రవరం వచ్చినప్పటి నుంచి హత్య చేసి తిరిగి వెళ్లే వరకూ చెప్పినవి, హత్య చేసిన విధానం, డాగ్ స్క్వాడ్ క్లూస్ టీమ్ ఆధారాలు అన్నీ నిర్ధారించుకున్న తరువాతే నిందితుడిని అరెస్ట్ చేశామని తెలిపారు.

మసీదుల వద్ద పోలీసులు కాపలా

మసీదులు, మదర్సాల వద్ద పోలీసులు పికెటింగ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. ముస్లింలు ఉన్న ప్రాంతాల్లో వీధి కమిటీలు వేసి ఏమైనా సమస్య వస్తే వెంటనే ఆ సమస్యను పోలీసుల దృష్టికి తీసుకువెళ్లేలా చర్యలు చేపట్టాలని కోరారు.

మీ సహనానికి ధన్యవాదాలు సబ్ కలెక్టర్

ఈ సమావేశంలో పాల్గొన్న రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ సాయికాంత్ వర్మ మాట్లాడుతూ సమస్యను జఠిలం చేయకుండా ఈ సంఘటన పై ముస్లింలు చూపిన సహనానికి, సమన్వయానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేసులో పురోగతిని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షించారని తెలిపారు. అడిషినల్ ఎస్పీ రజనీకాంత్ రెడ్డి, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, ముస్లీం మత పెద్దలు పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

వృషభం: మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.



మిథునం: సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

కర్కాటకం: ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకనే సాగుతాయి.

సింహం: ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

కన్య: రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

తుల: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

ధనుస్సు: పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

మకరం: దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

మీనం: యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యా వకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

నేడు రైల్వే జీఎం రాక

సామర్లకోట (పెద్దాపురం):

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా వినోద్‌కుమార్ యాదవ్ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొట్టమొదటి సారిగా జిల్లా పర్యటనకు శుక్రవారం వస్తున్నారు. రాజమహేంద్రవరం, కాకినాడ, సామర్లకోట రైల్వే స్టేషన్లను తనిఖీ చేస్తారు. దాంతో సామర్లకోట రైల్వేస్టేషన్‌ను సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. జీఎం రాకను పురస్కరించుకొని డీఆర్‌ఎం ధనుంజయులు ఇప్పటికే తనిఖీలు నిర్వహించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. సామర్లకోట రైల్వే స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యలను జీఎం దృష్టికి తీసుకు వెళ్లాలని స్థానికులు సిద్ధంగా ఉన్నారు. పేరుకు మాత్రమే సామర్లకోట జంక్షన్‌గా ఉన్నదని ముఖ్యమైన రైళ్లు ఆగడం లేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 18309 సంబల్‌పూర్-నాందేడ్ ఎక్స్‌ప్రెస్, 18509 విశాఖపట్నం-నాందేడ్ ఎక్స్‌ప్రెస్, 12775 కాకినాడ – సికింద్రాబాద్ ఏసీ ఎక్స్‌ప్రెస్‌లు సామర్లకోటలో నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించడానికి ప్రయాణికులు సిద్ధంగా ఉన్నారు. కాకినాడ, సామర్లకోట, పెద్దాపురం, రాజానగరం, జగ్గంపేట, మేడపాడు, బిక్కవోలు, పిఠాపురం, తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలకు నాందేడ్ ఎక్స్‌ప్రెస్ సామర్లకోటలో ఆగితే పిల్లల అక్షరాభ్యాసానికి బాసర వెళ్లే అవకాశం ఉంటుందని ప్రయాణికులు తెలియజేస్తున్నారు. జిల్లాకు ముఖ్య కేంద్రమైన కాకినాడకు చేరుకోవడానికి అన్ని రైళ్లు సామర్లకోటలో ఆగే ఏర్పాటు చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది.



సామర్లకోట రైల్వేస్టేషన్‌లో విశ్రాంతి గదులను శుభ్రం చేస్తున్న సిబ్బంది

పర్యటన ఇలా

రాజమహేంద్రవరం సిటీ :

దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ శుక్రవారం జిల్లా పర్యటన ఇలా సాగనుంది. సికింద్రాబాద్ నుంచి బయలుదేరే జీఎం కాకినాడ 08.30 గంటలకు చేరుకుని 09.30 వరకూ కోచింగ్ డిపార్ట్‌మెంట్ మెకనైజ్‌డ్ బూట్ లాండ్రీ, స్టేషన్ పరిశీలిస్తారు. 09.37 నుంచి 10.07 వరకూ సర్పవరం-సామర్లకోట స్టేషన్ల మధ్య పరిశీలిస్తారు.10.15 నుంచి 10.45 గంటల మధ్య సామర్లకోట, 10.45-11.00 గంటల మధ్య సామర్లకోట- మేడపాడు స్టేషన్ల మధ్య, 11.00 గంటల నుంచి 11.17 గంటల మధ్య సామర్లకోట – ద్వారపూడి స్టేషన్ల మధ్య తనిఖీలు చేస్తారు. 11.43 గంటల నుంచి 01.43 గంటల వరకూ రాజమండ్రి స్టేషన్లో వెస్ట్ కాలనీ, చిల్డ్రన్ పార్కు, పర్మినెంట్‌వే స్టోర్, హెల్త్ యూనిట్, రైల్వేస్టేషన్, క్రూలాబీ తదితర అంశాల పరిశీలన అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించనున్నారు.


ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

మలికిపురం (రాజోలు): ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ అసోసియేషన్ (అపుస్మా) రాష్ట్ర వ్యాప్తంగా ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులకు అందిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.బి.నాయుడు గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ నెల 19, 20 తేదీలలో కర్నూలులో జరిగే అపుస్మా సదస్సులో అవార్డులు అందిస్తామని వివరించారు. వివరాలకు ఎస్.వి.రమణారావు :96661 32995, 99598 08105 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఎస్సీ నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

అమలాపురం టౌన్: జిల్లాలోని 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు ఉన్న ఎస్సీ నిరుద్యోగ యువతకు ఏపీ ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 45 రోజుల పాటు వివిధ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు ఎస్‌ఏజీ ట్రైనింగ్ అకాడమీ కార్యదర్శి కాట్రు బాలకృష్ణ (కేబీకే) ఓ ప్రకటనలో తెలిపారు. ఉచిత శిక్షణ అనంతరం సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థ నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణులైన అర్హత కలిగిన అభ్యర్థులకు రూ.7 వేల నుంచి రూ.12 వేల వరకూ జీతాలతో ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తారని వివరించారు. శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజన సదుపాయం ఉంటుందని... ఇతర వివరాలకు 9966341234 ఫోన్ నంబరులో సంప్రదించాలని కేబీకే ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

అంబాజీపేట కొబ్బరి మార్కెట్



కొబ్బరి రకం	ధర (రూ.లలో)
కొత్త కొబ్బరి (క్వింటాల్)	13,500 – 14,000
కొత్త కొబ్బరి (రెండో రకం)	10,000
కురిడీ కొబ్బరి (పాతవి)	
గండేరా (వెయ్యి)	13,000
గటగట (వెయ్యి)	9,000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	12,000
గటగట (వెయ్యి)	8,000
నీటికాయ	
పాత (ముక్కుడు) కాయ (వెయ్యి)	12,500–13,200
కొత్త (పచ్చి) కాయ (వెయ్యి)	12,500–13,200
కొబ్బరి నూనె (15 కిలోలు)	3,100
ఒక కిలో	250

తిరుమల సమాచారం



తిరుమలలో గురువారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు, రూ.50 గదులు, రూ.100 గదులు, రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ, వసంతోత్సవం,

ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

శుక్రవారం ప్రత్యేక సేవ : అభిషేకం

ఓం నమో వేంకటేశాయ

అన్నవరం సమాచారం



సత్యదేవుని ఆలయానికి శుక్రవారం విచ్చేసే భక్తులకు స్వామివారి ఉచిత దర్శనానికి గంట, ప్రత్యేక దర్శనానికి అరగంట సమయం పడుతుంది. ప్రకాష్‌సదన్ సత్రంలో 50 ఇతర సత్రాలలో వంద గదులు ఖాళీ ఉన్నాయి. స్వామివారిని ఐదు వేల మంది భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి వ్రతాలు 349 జరిగాయి. 15 మంది భక్తులు శ్రీ సత్యదేవుని నిత్యకల్యాణంలో పాల్గొన్నారు. శ్రీ సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి రూ. 42,000 విరాళాలు వచ్చాయి. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.ఐదు లక్షలు ఆదాయం సమకూరింది.

మే ఐ హెల్ప్‌యూ ఫోన్ నెంబర్: 08868–239999

రిసెప్షన్ ఫోన్ నెంబర్: 08868–238163

ఆక్వా మార్కెట్

వెనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.ల్లో)

20 కౌంట్	660	48–50 ,,	370
22 ,,	600-580	52 ,,	350
25 ,,	520	53–60 ,,	330
26-30,,	440	62 ,,	320
32-35,,	420	63–70 ,,	300
36-40,,	415	72 ,,	290
42-45,,	390	73–80 ,,	280
46–47 ,,	380	93–100 ,,	240

రావులపాలెం అరటి మార్కెట్

రకం (గెల రూ.ల్లో)	కనిష్ట	గరిష్ట
కర్పూర	150	400
చక్కెరకేళీ (తెలుపు)	150	400
బుషావళి	80	300
బొంత (కూర అరటి)	200	300
అమృతపాణి	200	400
చక్కెరకేళీ (ఎరుపు)	200	500

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 హెల్త్ ప్లస్
సా.04.30 హ్యాపీ జర్నీ
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్



మూవీస్ నౌ
ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్




హెచ్‌బీవో
ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సెడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.01 జంగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్



మా మూవీస్
ఉ.07.00 143- ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు



జీ సినిమా
ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే

తూర్పుగోదావరి వాతావరణం

గరిష్ఠం : 28.8° / కనిష్ఠం : 19.4°

నేడు : చిరుగాలులు వీస్తాయి. ఆకాశం మేఘావృతం కావచ్చు. రాత్రి ఆకాశం నిర్మలంగా ఉంటుంది.
గరిష్ఠం : 29 డి. కనిష్ఠం : 20 డి.

రేపు : చల్లని గాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతం కావచ్చు. రాత్రి నిర్మలంగా ఉంటుంది.
గరిష్ఠం : 29 డి. కనిష్ఠం : 20 డి.

ఆదివారం : చిరుగాలులు వీస్తాయి. ఆకాశం మేఘావృతం కావచ్చు. పగలు పొడిగా ఉంటుంది. రాత్రి నిర్మలంగా ఉంటుంది.
గరిష్ఠం : 30 డి. కనిష్ఠం : 21 డి.

మధురపూడి విమానాశ్రయ సమాచారం



జెట్ ఎయిర్‌వేస్ మొదటి సర్వీసు : హైదరాబాద్ నుంచి ఉదయం 9-20 గంటలకు బయలుదేరి, 10-55కు మధురపూడి వస్తుంది. తిరిగి 11-20 గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరుతుంది.

2వ సర్వీసు : హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 1-10 గంటలకు బయలు దేరి, 2-20 గంటలకు మధురపూడి చేరుతుంది. తిరిగి హైదరాబాద్‌కు 2-40గంటలకు బయలుదేరుతుంది.

విచారణ కౌంటర్ 0883, 2487009

స్పైస్ జెట్ : మొదటిసర్వీసు హైదరాబాద్ నుంచి 10-10 గంటలకు బయలుదేరి, 11-05 గంటలకు మధురపూడి వస్తుంది. తిరిగి హైదరాబాద్‌కు 11-35 గంటలకు పయనమవుతోంది.

2వ సర్వీసు : చెన్నై నుంచి మధ్యాహ్నం 1-10 గంటలకు బయలుదేరి, 2-30 గంటలకు మధురపూడి చేరుతుంది. ఇక్కడి నుంచి 3 గంటలకు బయలుదేరి, 4-15 గంటలకు చెన్నై చేరుతుంది.

విచారణ కౌంటర్ : 0883-2004002

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : సాక్షి రాజమహేంద్రవరం - కోటి రెడ్డి : 9010840011, రాజమహేంద్రవరం సిటీ - శేఖర్ రెడ్డి : 94915 17813, దేవీచౌక్/కల్చరల్ - సుబ్రహ్మణ్యం : 95055 04768, తాడితోట/క్రైం - సోమరాజు : 92908 70253, ఆల్కాట్‌తోట - విశ్వనాథం : 90107 46673, కోటగుమ్మం - వెంకటరావు : 99890 32426, దానవాయిపేట - దానవాయిబాబు : 93912 05745



అధికారులు అలా... నేతలు ఇలా...

● రేషన్ కార్డులపై భిన్న ప్రకటనలు ● గందరగోళంలో ప్రజలు ● డివిజన్లలో జన్మభూమి కార్యక్రమాలు

సాక్షి, రాజమహేంద్రవరం:

జన్మభూమి-మా ఊరు సభల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు రేషన్‌కార్డుల మంజూరుపై చేస్తున్న ప్రకటనలను దరఖాస్తుదారులను గందరగోళంలో పడేస్తున్నాయి. రేషన్‌కార్డు కోసం వచ్చిన దరఖాస్తుల్లో అధిక శాతం అప్పటికే మరో కార్డులో వారు సభ్యులుగా ఉండడంతో పెండింగ్‌లో పెట్టారు. అక్కడ వారి పేర్లు తొలగించుకుని, తిరిగి దరఖాస్తు చేసుకుంటే తప్పరావు. ఇదే విషయాన్ని అధికారులు దరఖాస్తుదారులకు చెబుతున్నారు. గురువారం స్థానిక 32వ డివిజన్‌లో కార్పొరేటర్ ద్వారా పార్వతి సుందరి అధ్యక్షతన జరిగిన సభలో అర్బన్ మండలం తహసీల్దార్ రాజేశ్వరరావు మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్నా కార్డు ఎందుకు రాలేదో వివరించారు. మీసేవా ద్వారా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 11:30 గంటల సమయంలో సభకు వచ్చిన గుడా చైర్మన్ గన్ని కృష్ణ మాట్లాడుతూ ఈ డివిజన్‌లో 49 మందికి రేషన్‌కార్డులు వచ్చినట్లు చెప్పారు. ప్రభుత్వం అన్నీ చేస్తున్నట్లు చెప్పారు. అయితే జరిగిన విషయం అధికారులు వివరించడంతో ఇప్పుడు 49 మందికిగాను 24 కార్డులు వచ్చాయని, మిగతా కార్డులు ప్రింటింగ్‌లో ఉన్నాయని చెప్పుకొచ్చారు. అసలు వాస్తవం ముందుగానే చెప్పిన అధికారులు, కార్డు కోసం ఏం చేయాలో కూడా వివరించారు. అయితే గుడా చైర్మన్ ప్రసంగంతో ప్రజలు గందరగోళానికి గురయ్యారు. 33వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ గాదిరెడ్డి లక్ష్మీనరసింహారావు అధ్యక్షతన సభ జరిగింది. కార్యక్రమాల్లో మేయర్ పంతం రజనీ శేషసాయి, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, కమిషనర్ వి.విజయరామరాజు, డీసీ ఫణిరామ్, సీపీ రామ్‌కుమార్, టీపీఆర్‌వో జోగారావు, ప్రోగ్రామ్ కన్వీనర్లు కె.రామసత్యం, కేఎల్‌ఎస్ చాముండేశ్వరి పాల్గొన్నారు.



అర్హులకు ఇళ్లు మంజూరు చేయాలని ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న మజ్జి అప్పారావు

ప్లకార్డులతో నిరసన

రాజమహేంద్రవరం సిటీ: అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇళ్లు, పింఛన్లు మంజూరు చేయాలంటూ వైఎస్సార్ సీపీ బీసీసెల్ నగర అధ్యక్షుడు మజ్జి అప్పారావు లబ్ధిదారులతో కలిసి ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకుల సమాచారం మేరకు పోలీసులు తరలివచ్చి పరిస్థితిని అదుపుచేశారు. గురువారం 30వ డివిజన్ సీనియర్ నేషనల్ బేసిక్ స్కూల్లో కార్పొరేటర్ మజ్జి నూకరత్నం అధ్యక్షతన జన్మభూమి సభ జరిగింది. 31 డివిజన్ విక్టోరియా స్కూల్లో కార్పొరేటర్ మెర్సిప్రియ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. 31 డివిజన్‌లో పేదలకు అందాల్సిన ఇళ్లు అందకుండా పోతున్నాయని తక్షణమే అధికారులు మంజూరు చేయాలని అప్పారావు డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు సక్రమంగా మంజూరు కావడం లేదన్నారు. వీధిలైట్లు సక్రమంగా వెలగడం లేదని, కార్పొరేషన్ల రుణాలు మంజూరు కావడం లేదన్నారు. కాగా.. సభలో వృద్ధులు మాట్లాడుతూ వేలిముద్రలు పడక పింఛన్లు ఇవ్వడం లేదన్నారు.

23, 24వ డివిజన్లలో..

దానవాయిపేట: 23వ డివిజన్ చందాసత్రంలో, 24వ డివిజన్‌లోని మేరకవీధిలో జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమాలకు మేయర్ రజనీ శేషసాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్పొరేటర్లు ఇన్నమూరి శ్రీరామచంద్రమూర్తి, బెజవాడ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

25, 29 డివిజన్లలో..

తాడితోట: నగరంలోని 25, 29 డివిజన్లలో జన్మభూమి కార్యక్రమం జరిగింది. కార్యక్రమాలకు కార్పొరేటర్లు కురగంటి ఈశ్వరి, కురుమిల్లి అనురాధ అధ్యక్షత వహించారు.

ఫుట్‌బాల్ పోటీల్లో జిల్లాకు తృతీయస్థానం



ఫుట్‌బాల్ జిల్లా జట్టు సభ్యులు

రాజమహేంద్రవరం సిటీ: రాష్ట్ర సీనియర్ పురుషుల ఫుట్‌బాల్ చాంపియన్ షిప్ పోటీల్లో జిల్లా జట్టు తృతీయస్థానం సాధించింది. విజయవాడ మైలవరం డాక్టర్ అక్కిరెడ్డి హనిమరెడ్డి స్టేడియంలో 2, 3, 4 తేదీల్లో ఈ పోటీలు జరిగాయి. కాగా.. జిల్లా క్రీడాకారులను ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, సిటీ ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ ఫోన్‌లో అభినందించారు.

విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన అవసరం

కోటగుమ్మం: సైన్స్‌పై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించాలని ఐయూపీఏసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. దానవాయిపేట రవీంద్రభారతి పాఠశాలలో గురువారం నాసా విద్యార్థుల ప్రోత్సాహకం అనే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సైన్స్, నాసా ప్రయోగాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. హెచ్‌ఎం టి.అనితారెడ్డి, జోనల్ ఇన్‌చార్జి శ్రీనివాస్, డీన్ కిరణ్మయి పాల్గొన్నారు.

'విద్యావికాసం' జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న ఉపవిద్యాశాఖాధికారి విష్ణుమూర్తి

రాజమహేంద్రవరం సిటీ: 'జన్మభూమి మాఊరు'లో విద్యా వికాసం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాజమహేంద్రవరం డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి పి.విష్ణుమూర్తి జన్మభూమి నోడల్ అధికారులను కోరారు. కోటగుమ్మం సమీపంలోని మండల వనరుల కేంద్రంలో గురువారం జన్మభూమి నోడల్ అధికారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో బడిరుణం తీర్చుకుందాం. బడికొస్తా, మధ్యాహ్న భోజన పథకం, నూరుశాతం నమోదు, బడిబయట పిల్లల కోసం తీసుకునే చర్యలపై చర్చించాలన్నారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు జయంతి శాస్త్రి, ప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



మేడపాటి షర్మిలారెడ్డి

దానవాయిపేట: జన్మభూమి కార్యక్రమం కేవలం హామీలకే పరిమితమైందే తప్ప వాటిని అమలు చేయడంలో విఫలమైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, జిల్లా అధికార ప్రతినిధి మేడపాటి షర్మిలారెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. మూడు రోజులుగా నిర్వహిస్తున్న జన్మభూమిలో ఏ ఒక్కరికీ పింఛను ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఒకే కుటుంబంలో ఒక్కరి కంటే ఎక్కువగా వికలాంగులు ఉంటే.. వారందరికీ పింఛన్లు ఇస్తామన్న ప్రభుత్వం హామీ అమలు కావడం లేదన్నారు. రేషన్ కార్డుల కోసం వేల దరఖాస్తులు వస్తే చాలా తక్కువమందికే ఇస్తున్నారన్నారు. చంద్రన్న కానుకలను రేషన్ షాపుల్లో పంపిణీ చేస్తున్నప్పుడు మళ్లీ జన్మభూమి సభల్లో ఇవ్వడం ఎందుకని ప్రశ్నించారు.

ముగిసిన గణిత శిక్షణ

రాజమహేంద్రవరం సిటీ: విద్యార్థులకు గణితంపై ఆసక్తి కలిగించడమే మూడు రోజుల శిక్షణ ఉద్దేశమని ప్రతిభ డైరెక్టర్ ప్రతిభ మూర్తి అన్నారు. ఈ కార్యక్రమం గురువారంతో పూర్తయ్యిందన్నారు. కార్యక్రమంలో ఎకడమిక్ డీన్ రవీంద్ర, ప్రధాన ఉపాధ్యాయురాలు నిర్మల పాల్గొన్నారు.

ఆధునిక ఈ చలానా విధానం ప్రారంభం

తాడితోట: ట్రాఫిక్ విభాగంలో అత్యాధునిక ఈ చలానా విధానాన్ని అర్బన్ ఎస్పీ బి.రాజ కుమారి గురువారం ప్రారంభించారు. అర్బన్ జిల్లాలో 2016 సెప్టెంబర్‌లో మోటారు వాహన చట్టం అతిక్రమించిన వారికి జరిమానాలు ఈ చలానా ద్వారా విధించడం ప్రారంభించారు. గతంలోని సాఫ్ట్‌వేర్ కంటే ఆధునికంగా రూపొందించిన సాఫ్ట్‌వేర్‌ను గురువారం ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా ఆర్‌టీఏ కార్యాలయంతో అనుసంధానం చేయబడి వాహనాలకు సంబంధించి నేరుగా ఎప్పటికప్పుడు సమాచారం సేకరణకు ఉపయోగపడుతుందన్నారు. డేటా ఎవాల్వ్ అనే సంస్థ దీన్ని రూపొందించిందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎం.రజనీకాంత్ రెడ్డి, ట్రాఫిక్ డీఎస్పీ వైవీ రమణ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి.సత్యనారాయణ, ఎ.శ్రీనివాసరావు, డేటా ఎవాల్వ్ ఎండీ చింత అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



యాప్‌ను చూపిస్తున్న అర్బన్ ఎస్పీ రాజకుమారి

స్వచ్ఛ సర్వేక్షణ్‌కు పౌర స్పందన అవసరం

రాజమహేంద్రవరం సిటీ: స్వచ్ఛ సర్వేక్షణ్‌కు పౌర స్పందన అవసరమని కమిషనర్ విజయరామరాజు అన్నారు. గురువారం నగర పాలక సంస్థ సిబ్బందికి నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పౌరులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.స్వచ్ఛసర్వేక్షణ్ 2018.ఓఆర్‌జీ యాప్‌ను క్లిక్ చేసి పౌరుని పేరు, హోదా, ఫోన్ నంబర్, వ్యక్తిగత వివరాలను నమోదు చేయించాలన్నారు.

అనధికార మందులు స్వాధీనం

రాజమహేంద్రవరం క్రైం: లైసెన్సు లేకుండా అమ్ముతున్న మందులను ఔషధ నియంత్రణ జిల్లా పరిపాలన సహాయ సంచాలకులు టి.శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో ఔషధ నియంత్రణ అధికారులు వి.అభిప్రియ, డి.గోపాలకృష్ణ తనిఖీలు నిర్వహించారు. గురువారం కోరుకొండ రోడ్డులోని కటకం వీర వెంకటలక్ష్మి పెరుమాళ్ల నివాసంలో అనధికారికంగా నిల్వ ఉంచిన రూ.1.50 లక్షల విలువైన 71 రకాల ఇంగ్లిషు మందులు, 70 రకాల ఫిజీషియన్ శాంపిల్స్, ఒక రకం సేల్స్ ప్యాక్‌ను స్వాధీనం చేసుకున్నారు. మందులను రెండో ఏజేఎఫ్‌సీఎం కోర్టులో అప్పగించారు. కటకం వెంకటలక్ష్మి పెరుమాళ్లపై కేసు నమోదు చేశారు.

3వ రోజుకు చేరిన దీక్షలు

కోటగుమ్మం:

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి 3వ రోజుకు చేరుకున్నాయి. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో ఈ దీక్షలు చేపట్టారు. ఈ విషయమై రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి పాలకులతో చర్చించాలని డిమాండ్ చేస్తున్నారు. ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షుడు అనంతవరపు గాంధీ, గోరింత భాగ్యరాజ్, వైరాల రమేష్, కె రత్నకిషోర్, ఉప్పాటి అప్పారావు, కె.రాజు దీక్షా శిబిరంలో కూర్చున్నారు.

రైల్వేస్టేషన్‌లో తనిఖీలు

రాజమహేంద్రవరం సిటీ: అనుమానితులపై రైల్వే పోలీసులు నిఘా పెట్టారు. దీనిలో భాగంగా రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో గురువారం ఉదయం నుంచి డీఎస్ఆర్‌పీ ఎస్ మనోహరరావు ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. స్టేషన్‌లో అన్ని ప్లాట్‌ఫారాలపై వచ్చిపోయే రైళ్లల్లో, అలాగే ప్రయాణికుల లగేజీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 11 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు.

ఐడీఏ రాజమహేంద్రవరం అధ్యక్షుడిగా డాక్టర్ తిర్నాతి



డాక్టర్ తిర్నాతి రమేష్

తాడితోట: ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాజమహేంద్రవరం అధ్యక్షుడిగా దంతవైద్యుడు, యశోద హాస్పటల్ అధినేత డాక్టర్ తిర్నాతి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక హోటల్లో నిర్వహించిన ఇండియన్ డెంటల్ అసోసియేన్ ఈ సమావేశంలో డాక్టర్ గన్ని భాస్కరరావు ముఖ్య అతిథిగా, డాక్టర్ బదిరెడ్డి రామారావు గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఏపీ స్టేట్ ఇండియన్ డెంటల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సుధాకరరాజును ఈ సమావేశంలో సన్మానించారు. సెక్రటరీ డాక్టర్ పోలుశెట్టి నవీన్, డాక్టర్ తిర్నాతి రమేష్ మాట్లాడుతూ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

మరిన్ని జోన్ వార్తలు 12లో...

ఆంగ్లం.. ప్రాథమికం

- పాఠశాల కమిటీ తీర్మానం కీలకం
- అమలు చేసే పాఠశాల వివరాలు సేకరిస్తున్న జిల్లా విద్యాశాఖ
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రాథమిక పాఠశాలల్లో బోధన



బోధన చేస్తున్న ఉపాధ్యాయిని

రాయవరం (మండపేట): మమ్మీ..డాడీ పిలిపించుకోవడానికే తల్లి దండ్రులు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆస్తులు లేకున్నా..పిల్లలను ఆంగ్లంలో చదివిస్తే చాలు అన్న భావన ఎక్కువ మందిలో ఉంది. ఈ నేపథ్యంలో డబ్బు ఖర్చయినా ఇంగ్లిష్ మీడియం పాఠశాలల్లోనే చేర్పిస్తున్నారు. మరోవైపు సర్కారు కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఒకటో తరగతి నుంచే ఆంగ్ల మాధ్యమం ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. పాఠశాల కమిటీ తీర్మానం చేసిన అన్ని పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇది అమలు చేసేలా రంగం సిద్ధం చేస్తోంది.

2009లో ఉన్నత పాఠశాలల్లో..

ఉన్నత పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశ పెట్టాలన్న ఉద్దేశంతో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సక్సెస్ పాఠశాలలను ఏర్పాటు చేశారు. మాతృభాషకు ఆటంకం కలగకుండా తెలుగు మీడియంతో పాటు సమాంతరంగా ఇంగ్లిష్ మీడియంను ప్రవేశ పెట్టారు. అప్పటి నుంచి ఏటేటా ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ప్రాథమిక స్థాయి నుంచి అమలు చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని ఓ సర్వేలో తేలడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ వైపు అడుగులు వేస్తోంది.

2018–19 విద్యా సంవత్సరం నుంచి..

జిల్లాలో 371 ఆదర్శ పాఠశాలల్లో ప్రస్తుతం ఇంగ్లిష్ మీడియంలో బోధన చేస్తున్నారు. ప్రతి మండలంలో మూడు నుంచి నాలుగు ఆదర్శ పాఠశాలలున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రాథమిక పాఠశాలల్లో ఆంగ్ల బోధన అమలుకు శ్రీకారం చుడుతోంది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం తాజాగా జీవో 78 విడుదల చేశారు. జిల్లాలో 3,331 ప్రభుత్వ, మండల పరిషత్, ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలు ఉండగా, వీటిలో 1.40 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు.

తీర్మానం తప్పనిసరి..

ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం ప్రవేశ పెట్టేందుకు పంచాయతీ, ఎస్ఎంసీ తీర్మానం ఉంటేనే అమలు చేస్తారు. మాతృభాష బోధనకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఆంగ్ల మీడియం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అన్ని పాఠశాలల్లో బలవంతంగా కాకుండా పంచాయతీ, పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) తీర్మానాలు చేసి ఆమోదం తెలిపిన స్కూల్లోనే అమలు చేయనున్నారు. టీచర్ల రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి విధివిధానాలు రావాల్సి ఉంది. మరోవైపు ఇంగ్లిష్ మీడియం బోధనకు శిక్షణ టీచర్లను నియమిస్తారు.

వద్దనే వారుండరు..



ఇంగ్లిష్ మీడియం ప్రవేశ పెడతామంటే వద్దనే వారుండరు. ప్రభుత్వ జీవో ప్రకారం జిల్లాలో అధిక సంఖ్యలో తీర్మానాలు వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు మంచి పరిణామం.

– చింతాడ ప్రదీప్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి, పీఆర్టీయూ

మౌలిక వసతులు కల్పించాలి..



ఇంగ్లిష్ మీడియం ప్రవేశ పెట్టేముందు ప్రాథమిక పాఠశాలల్లో అందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఉపాధ్యాయులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలి.

– టి.కామేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి, యూటీఎఫ్

పూర్తి స్థాయిలో ప్రచారం కల్పించాలి..



ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశ పెట్టడంపై పూర్తి స్థాయిలో ప్రచారం కల్పించాలి. ముందుగా సమావేశాలు ఏర్పాటు చేసి విద్యా కమిటీలకు అవగాహన కల్పించాలి.

– పి.సుబ్బరాజు, జిల్లా అధ్యక్షుడు, ఎస్టీయూ

ఉత్తర్వులు వచ్చిన వెంటనే..



పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుంచి ఇంగ్లిష్ మీడియం ప్రవేశ పెట్టడం విద్యా వ్యవస్థకు మంచిది. రాతపూర్వక ఉత్తర్వులు వచ్చిన వెంటనే అవసరమైన చర్యలు తీసుకుంటాం.

– ఎస్.అబ్రహాం, డీఈవో, కాకినాడ

ఇద్దరికి జేఎన్‌టీయూకే డాక్టరేట్లు



కిషోర్‌బాబు



కోటేశ్వరరావు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): పియర్సన్ గాషియన్ నైవ్ బేయస్ క్లాసిఫైర్ అండ్ రఫ్ సెట్ థియరీ ఫర్ డేటా స్ట్రీమ్ క్లాసిఫికేషన్ ఇన్ రికరింగ్ కాన్సెప్ట్ డ్రిఫ్ట్ అంశంపై సిద్ధాంత వ్యాసం రచించిన కిషోర్ బాబుకు జేఎన్‌టీయూకే గురువారం డాక్టరేట్ ప్రకటించింది.హైదరాబాద్ దండిగల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఉన్న కిషోర్ బాబు సిద్ధాంత వ్యాసం హైదరాబాద్ గండిపేట సీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాల సీఎస్‌ఈ ప్రొఫెసర్ రమాదేవి పర్యవేక్షణలో సమర్పించారు. డ్యూసింగ్ ఇంటరాక్ట్ పాల్ట్స్‌ప్రోన్‌సెస్ ఇన్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ యూజింగ్ అడాప్టివ్ జెనిటిక్ ఆల్గోరిథమ్ బేస్డ్ ఆప్టిమల్ డైరెక్టర్ ర్యాండమ్ టెస్టింగ్ అంశంపై సిద్ధాంత వ్యాసం రచించిన కోటేశ్వరరావు కు డాక్టరేట్ ప్రకటించారు. ఈయన సిద్ధాంత వ్యాసం వైజాగ్ ఏయూ దూరవిద్యాకేంద్ర కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ డాక్టర్ శ్యాముల్‌వరప్రసాద్ పర్యవేక్షణలో సమర్పించారు.

138 గదుల సత్రానికి రూ.పది లక్షల విరాళం



విరాళం అందజేసిన సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ, ఈఓ జితేంద్ర తదితరులు

అన్నవరం (ప్రత్తిపాడు): అన్నవరం దేవస్థానంలోని సత్యగిరిపై నిర్మించనున్న 138 గదుల సత్రానికి (శివ సదన్) హైదరాబాద్‌కు చెందిన ఎస్‌బీబీ సుబ్రహ్మణ్యం, ఎస్.సత్యనారాయణ, రూ.పది లక్షల విరాళాన్ని దేవస్థానం ఈఓ జితేంద్రకు గురువారం అందజేశారు. దీంతో ఇప్పటి వరకూ నాలుగు గదుల నిర్మాణానికి దాతలు విరాళాలు సమర్పించారు. దేవస్థానం పాలకమండలి సభ్యుడు శింగిలిదేవి సత్తిరాజు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కొలువుదీరిన పుంభావ సరస్వతి

- అలరించిన ‘తిరుపతి వేంకటీయం’ సాహితీరూపకం
- అందరూ పాఠశాల విద్యార్థులే



తిరుపతి వేంకటీయం సాహితీరూపకం

రాజమహేంద్రవరం కల్చరల్:

సాహిత్య మాధవీపుంస్కోకిల, గీర్వాణభాషా ధురంధరుడు దివాకర్ల తిరుపతి శాస్త్రి, కింకవీంద్రఘంటా పంచానన చెళ్లపిళ్ల వేంకట శాస్త్రి శ్రీరామభూపేంద్ర మహారాజు కొలువులో ఉచితాసనాలను అలంకరించారు. వారికి ఆస్థాన నర్తకి నృత్యంతో స్వాగతం పలికింది. భారతీయ సాహిత్య పరిషత్, రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో గురువారం బొమ్మూరు డైట్ కళాశాలలో వేమూరి విశ్వనాథ్ స్మారక సాహితీసభలో తణుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన తిరుపతి వేంకటీయం’ సాహిత్యాభిమానులను అలరించింది. పుంభావ సరస్వతి కొలువుదీరిన సభలో ఆస్థాన పండితుడు శ్రీనివాసాచార్యులు, మంత్రి పూసపాటికుమారరాజు, ప్రభల లక్ష్మీనరసింహం తిరుపతి వేంకట కవులపై ప్రశ్నల అస్త్రాలను కురిపించారు.

ప్రశ్న: తెలుగు, సంస్కృత భాషలలో ఏది గొప్పది?

తిరుపతి వేంకట కవులు: ‘తెలుగు తెలుగని యద్దాన దిగుటె కాని–సంస్కృతమ్ము కన్న కష్టమ్ము హెచ్చు’ అని పద్యరూపంలో సమాధానం ఇచ్చారు. ఏ భాష ప్రత్యేకత దానికి ఉందని, తెలుగు బాగా రావాలంటే, సంస్కృతం రావాలని చివరికి సమాధానం ఇచ్చారు. రెంటికీ సమన్వయాన్ని ఇలా వివరించారు. ‘తెనుగున కొన్ని సంగతులు తియ్యనయై యలరారు–, సంస్కృతమున మరికొన్ని సంగతులు ముద్దుల మూట గట్టజాలు’ అని తుదిన తీర్పు ఇచ్చారు. ‘చిన్నారులు’ శృంగారం మీద మరో ప్రశ్నను సంధించారు. స్త్రీలకు సౌందర్యాన్ని ఇచ్చే బొట్టు, కాటుక వంటివి అన్నీ ముందే ఉంటాయి కదా, జడ వెనుకాల ఎందుకు ఉంటుంది? ‘చిన్నారి’ కవిశేఖరులు తడుముకోకుండా ఇలా సమాధానం ఇచ్చారు. ‘పురుషాయితమొనర్చు పూబోడి కటిమీద–నాట్యంబు సల్పు పుణ్యంబు కొరకొ–, ఘన నితంబస్థలంబు పెన్నిధానంబు–బహుభద్రముగను కాపాడు కొరకొ–తానాశ్రయించు కాంతకు వెన్కభాగమ్మునను గూడ సౌందర్యమనుచుకొరకొ–..వేణి కాంతల వెన్నంటి వ్రేలుచుండె’.

ప్రశ్న: మీరు కవీంద్రులు, మీకు మీసాలు ఎందుకు?

తిరుపతి వేంకట కవులు: ‘రోసము కల్గినం గవివరుల్ మము గెల్వుడు గెల్చిరేని–మీసము తీసి మీ పదసమీపములం దలలుంచి మ్రొక్కమే..’ అని సమాధానం ఇచ్చారు. మంత్రి కవులను ఉద్దేశించి మీరు ‘ఆ’ అంటే పద్యం, ‘ఊ’ అంటే పద్యాలను చదువుతున్నారని అభినందించారు.

సాహితీరూపకంలో పాల్గొన్న విద్యార్థులను ముఖ్య అతిథిగా హాజరైన పంతం సత్యనారాయణ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ పంతం కొండలరావు చేతులమీదుగా నిర్వాహకులు సత్కరించారు. రామభూపేంద్ర మహారాజుగా దుష్యంత సాయి ప్రణీత (7వ తరగతి), పూసపాటి కుమారరాజుగా చిగిలిపల్లి వేంకట మల్లేశ్వరరావు (8వ తరగతి), శ్రీనివాసాచార్యులుగా మేరుగ వివేక్ కుమార్(8వ తరగతి), ప్రభల లక్ష్మీనరసింహంగా పి.వీరవేంకట సత్యప్రభాస్(8వ తరగతి), చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రిగా జి.హర్షిత్ (8వ తరగతి), దివాకర్ల తిరుపతి శాస్త్రిగా యజ్ఞేశ్వర గణేష్,(8వ తరగతి) ఆస్థాన నర్తకిగా మల్లీశ్వరి, ఇతర పాత్రలలో కౌశిక్, వేంకట సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ తాడేపల్లి వీరలక్ష్మి రూపకాన్ని రూపొందించారు. డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.జయప్రకాశరావు సభను ప్రారంభించారు. భారతీయ సాహిత్యపరిషత్ అధ్యక్షుడు పెరుమాళ్ల రఘునాథ్, కార్యదర్శి డాక్టర్ డీఎస్‌వీ సుబ్రహ్మణ్యం విద్యార్థులు, సాహిత్యాభిమానులు హాజరయ్యారు.

ప్రజా సంక్షేమానికి

అధిక ప్రాధాన్యం

- గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి
- మల్లిసాల జన్మభూమి సభలో డిప్యూటీ సీఎం చినరాజప్ప
- 10న జిల్లాకు సీఎం రాక
- 6న మంత్రి లోకేష్ పర్యటన
- మీడియా సమావేశంలో రాజప్ప



మల్లిసాల జన్మభూమి సభలో ప్రసంగిస్తున్న ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప

జగ్గంపేట:

రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు ఉపముఖ్యమంత్రి, హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. జగ్గంపేటలో రూ.62లక్షలతో నిర్మించిన సహకార పరపతి సంఘ భవనాన్ని, రూ.40 లక్షలతో నిర్మించిన మార్కెట్ కమిటీ భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. సహకార సంఘ భవనంలో మీడియా సమావేశంలోను మండలంలోని మల్లిసాల గ్రామంలో మధ్నాహ్నం సర్పంచ్ సాలాపు పైడమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి సభలో రాజప్ప మాట్లాడారు. జన్మభూమి గత నాలుగు విడతల్లో చాలా వరకు ప్రజా సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. జాబ్‌మేళా ద్వారా ఉద్యోగాలు, పింఛన్లు, రేషన్‌కార్డులు, తదితర వాటిని అందజేస్తున్నామన్నారు. తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌వాహనం ద్వారా గర్భిణులను ఆస్పత్రిలకు ప్రసవానికి తీసుకువెళ్లడంతో పాటు రూ.1000పారితోషికం, బేబీ కిట్‌లు అందజేస్తున్నామన్నారు. పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డలకు వివాహ ఖర్చులకు మార్చి నుంచి రూ.30వేలు చొప్పున అందజేస్తామన్నారు. జగ్గంపేట డిగ్రీ కళాశాల పూర్తయ్యిందని, నియోజకవర్గ అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిధులు కోరడంతో సీఎం సానుకూలంగా స్పందించి మంజూరు చేస్తున్నారన్నారు. కాపు రిజర్వేషన్ కోసం కమిషన్ వేశామని, కేబినెట్ ఆమోదం తెలిపి కేంద్రానికి పంపామని కాపులు పండగ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జెడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజా, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి డేవిడ్‌రాజు, నోడల్ అధికారి కుమార్, ఎంపీడీఓ వాసుదేవరావు, తహసీల్దార్ శివమ్మ, ఎంపీపీ గుడేల రాణి, మారిశెట్టి భద్రం, ఎస్‌వీఎస్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

10న చంద్రబాబు రాక..

ఈనెల 10న ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాకు వస్తున్నారన్నారు. ముమ్మిడివరంలో జరగనున్న జన్మభూమి–మా ఊరు సభలో పాల్గొంటారని, తరువాత కాకినాడ చేరుకుని రూ.60 లక్షలతో నిర్మించిన జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారన్నారు. 6న మంత్రి లోకేష్ జిల్లా పర్యటనలో భాగంగా జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లోని జన్మభూమిలో పాల్గొంటారని, కాకినాడ రూరల్ నియోజకవర్గ మంచినీటి పథకాన్ని, పెద్దాపురం నియోజకవర్గంలో సిరామిక్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తారన్నారు.

జన్మభూమిలో ప్రజాస్వామ్యం ఖూనీ

ఎమ్మెల్సీ బోస్



విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ బోస్, పాపారాయుడు

మండపేట:

జన్మభూమి గ్రామ సభలు పేరిట చంద్రబాబు సర్కారు నిసిగ్గగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ అమలాపురం పార్లమెంటరీ జిల్లా కన్వీనర్ పిల్లి సుభాష్‌చంద్రబోస్ మండిపడ్డారు. పులివెందుల జన్మభూమి సభలో ఎంపీ అవినాష్‌రెడ్డి మాట్లాడుతుండగా సాక్షాత్తూ సీఎం చంద్రబాబు మైక్ లాక్కోవడం ఇందుకు నిదర్శనమన్నా రు. స్థానిక కామత్ కార్యాలయానికి గురువారం వచ్చిన సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడుతో కలిసి బోస్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రతినిధిని మాట్లాడనీయకుండా మైక్ లాక్కునే విష సంస్కృతికి సీఎం హోదాలో ఉన్న వ్యక్తి బీజం వేయడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ కార్యక్రమాన్ని పార్టీ కార్యక్రమంగా మార్చేసి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని బోస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ప్రాధాన్యం ఇవ్వకుండా పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన కమిటీలకు పెత్తనం ఇవ్వడం సరికాదన్నారు. పథకాలను మంజూరు చేసే జిల్లా కలెక్టర్‌ను డమ్మీలు చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. అర్హులకు కాకుండా అనర్హులకు ప్రభుత్వ పథకాలు మంజూరు చేసినప్పుడు కలెక్టర్ అప్పిలేట్ అధికారిగా ఉండాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయోపరిమితిని 62 ఏళ్లకు పెంచిన చంద్రబాబు రోజంతా రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడే పేద వర్గాల వారికి ఫింఛన్ మంజూరు వయస్సును 65 ఏళ్లకు పెంచడం ఎంత వరకు సమంజసమని బోస్ ప్రశ్నించారు. ఉద్యోగులకు ఒక న్యాయం, కష్టపడి పనిచేసే వారికి ఒక న్యాయం అమలుచేయడం సరికాదన్నారు. సామాన్యుల పింఛను వయోపరిమితిని తగ్గించాలని బోస్ సూచించారు. పాపారాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో సుపరిపాలన వస్తుందన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

మండపేట: పట్టణంలోని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. మండలంలోని అర్తమూరుకు చెందిన కేవీవీ సత్య నారాయణచార్యులు కె.సతీష్ (27) పట్టణంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో లోను విభాగంలో ప్రైవేటు ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. గురువారం మధ్యాహ్న సమయంలో భోజనం చేసేందుకు మోటారుసైకిల్‌పై అర్తమూరు బయలుదేరాడు. అసోసియేషన్ భవనం సమీపంలోకి వచ్చేసరికి వెనుక నుంచి వస్తున్న పార్శిల్ వ్యాన్ ఢీకొట్టింది. ఈ ఘటనలో వ్యాన్ తలపై నుంచి దూసుకువెళ్లడంతో సత్యనారాయణచార్యులు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. పట్టణ సీఐ గీతారామ కృష్ణ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

పట్టపగలు ఆర్‌బీ పట్నంలో చోరీ

రూ.రెండు లక్షల బంగారు ఆభరణాలు, నగదు అపహరణ



చోరీ సంఘటనపై స్థానికుల నుంచి వివరాలు సేకరిస్తున్న ఎస్సై

ఆర్‌బిపట్నం (పెద్దాపురం): మండలంలోని రాయభూపాలపట్నం గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంట్లో గురువారం పట్టపగలు చోరీ జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మన్యం గోవిందు తన కుటుంబ సభ్యులతో రాజమహేంద్రవరం బంధువుల ఇంటికి వెళ్లారు. గుర్తు తెలియని దుండగులు ఇంట్లో చొరబడి సుమారు ఐదు తులాల బంగారు ఆభరణాలు, 20 తులాల వెండి వస్తువలతో పాటు 25 వేల నగదును అపహకరించుకు పోయారని స్థానికులు వెల్లడించారు. వెంటనే పెద్దాపురం పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్సై కృష్ణ భగవాన్ సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. క్లూస్ టీంను రప్పించి సంఘటనపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. చోరీ జరిగిన ఇంటి యజమానికి సమాచారం ఇచ్చామని, పక్కనే ఉంటున్న యజయాని బంధువుల సమాచారం మేరకు సుమారు రూ.రెండుల క్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలతో పాటు రూ.25 వేల నగదు అపహరణకు గురైనట్టు చెబుతున్నారు. ఈ మేరకు పెద్దాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కృష్ణమ్మచెరువులో అగ్ని ప్రమాదం

- ఒక తాటాకిల్లు పూర్తిగా, పాక్షికంగా పెంకుటిల్లు దగ్ధం
- రూ.ఆరు లక్షల ఆస్తి నష్టం
- నిరాశ్రయులైన మూడు కుటుంబాలు



కృష్ణమ్మచెరువులో అగ్ని ప్రమాదంలో దగ్ధమవుతున్న తాటాకిల్లు



కట్టుబట్టలతో మిగిలిన బాధిత కుటుంబాలు

రాయవరం (మండపేట): మండలంలోని చెల్లూరు శివారు కృష్ణమ్మ చెరువులో గురువారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదం మూడు కుటుంబాలను రోడ్డున పడేసింది. బాధితుల కథనం ప్రకారం.. గ్రామంలోని తాటాకింట్లో అనుసూరి సత్యనారాయణ, అనుసూరి శ్రీను, కడియాల సత్తిబాబులు వేర్వేరు పోర్షన్లలో కుటుంబ సభ్యులతో కలసి నివాసం ఉంటున్నారు. ఉదయం కూలి పనికి వెళ్లిన అనంతరం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. ఇంటి నడికొప్పున అంటుకున్న మంటలు క్షణాల్లోనే ఇల్లంతా వ్యాపించాయి. ఇల్లు మంటల్లో చిక్కుకున్న విషయాన్ని పలివెల లక్ష్మమ్మ గమనించి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి ఇంట్లో ఉన్న మహిళలను, పిల్లలను బయటకు తీసుకుని వచ్చారు. ప్రమాద విషయాన్ని రామచంద్రపురం అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. తాటాకిల్లు పూర్తిగా దగ్ధం కాగా, ఎదురుగా ఉన్న పలివెల లక్ష్మమ్మ పశువుల పాక, కాకి సత్యవేణికి చెందిన పెంకుటిల్లు పాక్షికంగా మంటల్లో చికుకున్నాయి. ఇంట్లో ఉన్న సామగ్రిని, డబ్బు, బంగారం తెచ్చుకునేందుకు వీలు చిక్కక పోవడంతో బాధితులు కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు.

రెక్కలు తెగిన పక్షుల్లా..

కౌలుకు చేను చేసుకుంటూ, కూలి పనికి వెళుతూ జీవిస్తున్న ఆ మూడు కుటుంబాల వారు అగ్ని ప్రమాదంలో రెక్కలు తెగిన పక్షుల్లా మిగిలారు. కౌలు చేనుకు పెట్టుబడి నిమిత్తం తెచ్చుకున్న డబ్బు, వారి వద్ద కొద్ది మొత్తంలో ఉన్న బంగారం, మంచం, టీవీ, బీరువా తదితర సామగ్రి అంతా అగ్నికి ఆహుతయ్యాయి. మొత్తం రూ.ఆరు లక్షల వరకు నష్టం జరిగినట్టు బాధితులు అనుసూరి సత్యనారాయణ, శ్రీను, కడియాల సత్తిబాబు, పలివెల లక్ష్మమ్మ, కాకి సత్యవేణిలు విలేకరులకు తెలిపారు.



కాలిబూడిదైన మంచం, సామాన్లు

కమ్యూనిటీ భవనంలో..

ఇంట్లో ఉన్న వస్తువులన్నీ కాలిపోవడంతో నిలువ నీడ లేకుండా పోయిన మూడు కుటుంబాల వారు స్థానిక కమ్యూనిటీ భవనంలో తలదాచుకున్నారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే సర్పంచ్ మోరంపూడి రాజ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు దేవు శ్రీను, పాలిక రాఘవగోవిందు, పీతల రాజేశ్వరిరవికుమార్, నీటి సంఘం డైరెక్టర్ చుండ్రు రాజు తదితరులు ఘటనా స్థలానికి వచ్చి బాధితులకు ధైర్యం చెప్పారు. వీఆర్వో సత్యానందం విషయాన్ని తహసీల్దారు వడ్లమాని సీతకు తెలపడంతో ఆర్‌ఐ గౌతమిసుజాత ఘటనా స్థలికి వచ్చి విచారణ చేశారు.

విద్యుదాఘాతానికి గురై బీటెక్ విద్యార్థి మృతి

పి.గన్నవరం: విద్యుదాఘాతానికి గురై బీటెక్ విద్యార్థి మృతి చెందిన సంఘటన గురువారం పి.గన్నవరంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న హరీష్(19) అనే విద్యార్థి వాటర్ మోటార్‌కు వైర్లు కలుపుతుండగా విద్యుత్ ప్రసరించడంతో షాక్‌కు గురై అక్కడిక్కడే మరణించాడు. నిర్మాణంలో తన ఇంటికి రెండు రోజుల్లో శ్లాబు వేయనున్న నేపథ్యంలో దానికి అవసరమైన నీళ్లు తోడేందుకు మోటారును అమర్చుతున్నాడు. ఈక్రమంలో విద్యుత్ ప్రసరించడంతో పక్కనే ఉన్న వరిచేనులో పడిపోయాడు. విద్యుత్ వైర్లు అతని మీదపడడంతో ప్రమాదం నుంచి తప్పించుకోలేకపోయాడు. చేతికి అందివచ్చిన కుమారుడిని మృత్యువు కబలించడంతో ఆ కుటుంబం పెను విషాదంలో మునిగిపోయింది.

సీనియర్ అసిస్టెంట్ వినోద్‌కుమార్ సస్పెన్షన్



వినోద్‌కుమార్

ముమ్మిడివరం: నగర పంచాయతీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎం.వినోద్‌కుమార్‌ను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.వినోద్ కుమార్ కృష్ణా జిల్లా పెడన మున్సిపాలిటీలో పనిచేసిన సమయంలో రియల్టర్లతో కుమ్మకై మున్సిపాలిటీకి రావలసిన అభివృద్ధి నిధులు పది శాతం వసూలు చేయకుండా అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలున్నాయి. అలాగే ముమ్మిడివరం నగర పంచాయతీకి బదిలీపై వచ్చిన తరువాత ఇక్కడ మంచినీటి కుళాయి కలెక్షన్ల కోసం వచ్చిన వారి నుంచి సొమ్ములు వసూలు చేసి పంచాయతీకి జమ చేయలేదని, పింఛన్ లబ్ధిదారులకు సొమ్ములు ఇవ్వకుండా కాజేశాడని కమిషనర్ పి.రవివర్మ మున్సిపల్ రీజనల్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇటీవల నగర పంచాయతీలో జరిగిన విజిలెన్స్, ఏసీబీ దాడులకు వినోద్‌కుమారే బాధ్యుడనే ఆరోపణలు ఎదుర్కొన్నాడు. ఇటీవల నగర పంచాయతీలో సిబ్బందిపై వినోద్‌కుమార్ హత్యాయత్నానికి పాల్పడినట్టు కమిషనర్ పి.రవివర్మ స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.ఈ మేరకు ఉన్నతాధికారులు విచారణ చేసి వినోద్‌కుమార్‌ను సస్పెండ్ చేయాలని ప్రభుత్వానికి నివేదించడంతో గురువారం ప్రభుత్వం నుంచి నగర పంచాయతీకి ఉత్తర్వులు అందాయి.

ప్రజా సంకల్ప యాత్ర



ఆశీర్వచనం



కర్రేవాండ్లపల్లెలో వేదపండితుల ఆశీర్వచనాలు

- అల్లాహ్..



ముస్లిం మత పెద్దలతో ప్రార్థన

- దీవెనలు



జగనన్నకు ఆశీర్వచనాలు

కొండంత భరోసా



కొత్తపల్లెలో నవరత్నాలను వివరిస్తూ..

హాయ్ అన్నా



అన్నతో కరచాలనం చేయాలని..



ఆరోగ్యం జాగ్రత్త : తాతతో మనవడు



ఏమైందమ్మా : కష్టాలు తెలుసుకుంటూ..



నేనున్నా : ఆప్యాయంగా పలకరిస్తూ..



అద్దిర్య

నవ వసంతం



అనుబంధం
కర్రేవాండ్లపల్లె సమీపంలో
జగనన్నతో చెల్లెమ్మలు



ప్రజా సంకల్పం : చిత్తూరు జిల్లా పుంగనూరు నిం



పెద్దూరులో జననేతతో కలసి నడుస్తున్న ముస్లి





...డొద్దు : పెద్దూరులో ఓదార్పు



అవ్వా..! పింఛనొస్తోందా? : ఊటుపల్లె వద్ద..



ఆత్మీయ స్పర్శ: ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ..



...యోజకవర్గం పెద్దూరులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అభిమానులు

బిడ్డల చదువు గురించి చీకూచింతా అక్కర్లేదు.. చదువు భారం నాదే..

చెల్లెమ్మ ముఖంలో సంతోషం

బియ్యం గింజలకూ చాలని పింఛను మొత్తాన్ని పెంచి వృద్ధాప్యంలో ఆసరా ఇస్తా.

మనుమడి మాటతో అవ్వ గుండెలో ఆనందం

ఖరీఫ్ వస్తుందంటే సాగు పెట్టుబడికి రుణమెవ రిస్తారని బెంగ పడక్కర్లేదు.. ముందుగానే ఇందుకవసరమైన సొమ్ము చెల్లిస్తాం..

జననేత హామీతో అన్నదాత మోమున దరహాసం

కంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీం రద్దు చేస్తాం. ఉద్యోగ విరమణ తర్వాత ధైర్యంగా బతక వచ్చు.. *ఉద్యోగులందరిలో చిగురించిన కొత్త ఆశ*

చిత్తూరులో సహకార పాలడెయిరీని అధికారం లోకి రాగానే తెరిపిస్తాం *పాడిరైతుల్లో..సంస్థ కార్మికుల బతుకుల్లో పాలు పొంగించే కబురు*

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో అన్ని వర్గాలూ తమ గోడును వెళ్లబోసు కుంటున్నాయి. వారందర్నీ ఊరడిస్తూ జగనన్న చెబుతున్న మాటలు ఆశలు నింపుతున్నాయి. ఆనందాన్ని పంచుతున్నాయి. పాదయాత్ర గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియో జకవర్గంలో కొనసాగింది.

• నీవెంటే



...ం

• కోలాహలం



పుంగనూరు నియోజకవర్గం కర్రేవాండ్లపల్లెలో 'సంకల్పానికి' ఆత్మీయ స్వాగతం

దివ్యమైన ఊరట



దివ్యాంగుడికి భరోసా ఇస్తున్న జననేత

Praja Sankalpa Yaatra



హెల్త్ కార్డు చెల్లడంలేదన్నా..



'అయ్యా..! నా భర్త రఘు, నేను కలికిరి టమాట మార్కెట్‌లో దినసరి కూలీలుగా పనిచే స్తున్నాం. మాకు ముగ్గురు కుమార్తెలు. ఆఖరి బిడ్డ సంధ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ అనారోగ్యానికి గురైంది. చెన్నైకి తీసుకెళ్లాం. లివర్ సంబంధిత వ్యాధి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. బతికు న్నంత కాలం మందులు వాడాలని చెప్పారు. ఇప్పటికే నాలుగు లక్షల దాకా అప్పుచేసి ఖర్చుచేశాం. ఎన్టీఆర్ హెల్త్ కార్డు ఉన్నా చెల్లకుండా పోయింది' అంటూ కలికిరి మాదిగపల్లెకు చెందిన నిర్మల జగన్‌మోహన్ రెడ్డి ఎదుట కన్నీళ్లు పెట్టారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తానే అన్ని ఆపరేషన్లు ఆరోగ్యశ్రీకి వర్తించేలా చూస్తామని జననేత హామీ ఇచ్చారు. – పలమనేరు

మేము సైతం..



సంకల్పయాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది. మహానేత కుటుంబంపై ఉన్న అభిమానం పలువురిని జగనన్న వెంట నడిపి స్తోంది. పుంగనూరు మున్సిపల్ కౌన్సిలర్ ఎస్ఎం నయాజ్ తన బుల్లెట్ వాహనానికి వైఎస్సార్‌సీపీ జెండా కట్టుకుని యాత్రలో పాల్గొంటున్నారు. జిల్లాలోకి పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి జననేత వెంటే ఉంటున్నట్టు ఆయన పేర్కొన్నారు. – పలమనేరు

సంకల్ప దారిలో..



ప్రజాసంకల్పయాత్ర దారిపొడవునా వైఎస్సార్‌సీపీ పతాకాలు రెపరెపలాడాయి. సదుం మండల సరిహద్దు నుంచి కిలోమీటరు పొడవున మహిళలు పార్టీ పతాకాలతో రోడ్డుకిరువైపులా నడిచిరావడం కన్పించింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సదుం మండల సరిహద్దులోకి రాగానే పెద్దసంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు జననేతకు ఘన స్వాగతం పలికారు. – బి.కొత్తకోట

ఎలా బతికేదయ్యా?

తిరుమల, తిరుపతి దేవస్థానాల్లో తాత్కాలిక, అవుట్ సోర్సింగ్ పద్ధతిన వందలాది మంది సంభావన ఉద్యోగులు దినసరి వేతనాలతో పనిచేస్తున్నారు. 25 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం నెలకు రూ.10 వేలు ఇస్తున్నారు. కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఉద్యోగ భద్రత లేదు. మాకు న్యాయం జరిగేలా చూడాలి' అంటూ పలువురు అర్చకులు ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి సమీపంలో పాదయాత్రగా వస్తున్న జననేతతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. – పలమనేరు

'గుండె'నిండా ప్రేమతో..





'రైతు కుటుంబంలో పుట్టా. నేల తల్లినే నమ్ముకున్నా. వర్షాలు లేక పంటలు పండలేదు. తీవ్ర అవస్థలు పడ్డాం. అలాంటి సమయంలోనే నా గుండెకు జబ్బు చేసింది. లక్షల రూపాయలు పెట్టి వైద్యం చేయించుకునే స్థోమత లేక ప్రాణంపై ఆశలు వదులుకున్నా. మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ కొండంత అండ నిచ్చింది. ఒక్క పైసా ఖర్చుకాకుండానే ప్రాణాలు నిలబెట్టింది. రాజన్న బిడ్డ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రగా వస్తున్నాడని తెలిసి ఆయన అభిమానులకు దాహం తీర్చాలని అనుకున్నా. 2009 వాటర్ బాటిళ్లను నా భార్య అమరావతితో కలిసి పంపిణీ చేస్తున్నా'నని కురబలకోట మండలం కొత్తపల్లెకి చెందిన రవీంద్రారెడ్డి తెలిపారు. – తిరుపతి మంగళం

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR SALE

■రాజధానిలో 200అ॥ సీడ్ యాక్సెస్ రోడ్‌ను ఆనుకొని పెద మద్దూరు నందు CRDA అప్రూవల్‌తో అతి తక్కువ ధరలో సులభ వాయిదాలలో ప్లాట్లుమార్కెటింగ్‌సిబ్బందికావలెను9397600348 [G-633]

■మంగళగిరి-హాయ్‌ల్యాండ్ వద్ద ఎలక్ట్రానిక్స్ సిటీకి 1 KM, NRI & INT. స్టేడియంకు 5 KM రాజధానికి 2 KMలో 70% లోన్‌తో CRDA Plots ✆ 93948 92988, 88856 63889 [B-835]

■సంక్రాంతి భొనాంజ. చ॥గ॥3999/-లకే DTCP ప్లాట్లు, రాజమండ్రి ఎయిర్ పోర్ట్ వద్ద & రాజానగరంలో వెంటనే ఇంటి నిర్మాణంనకు అన్ని హంగులతో తక్షణ రిజిస్ట్రేషన్‌కు సంక్రాంతి ఆఫర్ ప్లాట్లు. ఆఫర్ పరిమితం, లోన్‌సౌకర్యం కలదు. సం॥ 95422 65844. [R-301]

■రాజధానికి అత్యంత దగ్గరలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్న కృష్ణానదికి వైకుంఠపురం శ్రీ వేంకటేశ్వరసామి దేవాలయానికి అత్యంత సమీపంలో అమరావతి నుండి విజయవాడ వెళ్ళు మెయిన్‌రోడ్‌ను ఆనుకొని పెదమద్దూరులో అత్యంత విలువైన ఓపెన్ ప్లాట్స్ చ.గ.కేవలం రూ. 4,500/- మాత్రమే. సంప్రః 99599 53069 [G-643]

LAND FOR SALE

■రాజమండ్రి పరిసర ప్రాంతాలలో స్థలాలు ఇల్లు, అపార్ట్‌మెంట్ ప్లాట్స్, పొలములు అమ్మబడును / కొనబడును. శ్రీగోపాల్ - 92466 57576 & 94939 67927. [R-1252]

Services

BUSINESS OFFER



■ఇండిపెండెంట్ వ్యాపార అవకాశము. 6 నెలలు ట్రెనింగ్ & సపోర్ట్ ఇవ్వబడును. 18 సం॥ నిండిన స్త్రీ/పు అర్హులు. ఏరియాకి 5గురికి మాత్రమే. అపాయింట్‌మెంట్ కొరకు ✆ 92465 00199, 92900 03219 [B-115]

GOLD FINANCE



■బ్యాంకులు, ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టు పెట్టిన బంగారాన్ని మా డబ్బులతో విడిపించి ఈ రోజు మార్కెట్ రేటును బట్టి కొనబడును. క్యారెట్‌నుబట్టి రేటు. Cont: 87121 66616 [R-90]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

■బ్యాంకుల లోను ప్రైవేటు సంస్థలలోను తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ నో చార్జేస్. సంప్ర: 8790624566 [C-884000]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 91606 90477 [B-6127]

HEALTH CARE



AYURVEDIC

■శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

■దాంపత్య సమస్యా?వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! మా ఆయుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కి ప్రత్యేకం. 8885808066. [H-684406]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-15094]

లీజుకు కావలెను

■Ten Tyres Rockbody 2014-17 Tippers-6, 6 Units 2016-17 Model-5 Tippers Earthwork కి, 200 మిషన్లు లీజుకి కావలెను. సెల్ : 96427 71999, 82971 39999. [R-154]

Wanted

■మార్కెటింగ్‌ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత : Any Degree, Exp : 0-2 y జీతం : 15000 రూ. ✆ 8501800808 [R-857933]

■జిల్లాలో సూర్య కంపెనీ (Govt.Rgd) ఆఫీస్‌లలో ASM, TL, BM జాబ్ చేయుటకు యువతీ యువకులు కావలెను. Q: 7th, 10th, ITI, డిప్లొమో (P/F). A: 17 to 25. నోఫీజు, రూంఫ్రీ. 95426 24788, 79811 29580. [R-0980640]

■మీ ఇంటివద్దనే వుంటూ రోజుకు 2 గం॥ చేతివ్రాత ద్వారా పోస్టల్ కవర్స్‌పై అడ్రసులు వ్రాస్తు వారం వారం అధిక ఆదాయం సంపాదించుకునే అవకాశం. Ph: 97032 47369 [G-683]

■Part/Full Time Business Opportunity for all Mrktg/Rtd/Unemployees/House wifes for a free demo & Training. Phone : 89192 41179, 83746 28425 [V- 6167]

■ప్రముఖ Ltd కంపెనీలో పనిచేయుటకు సూపర్‌వైజర్లు, టీంలీడర్స్, ఇన్‌చార్జెస్, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + రూం+భోజనం ఫ్రీ. Age : 18 to 35 సం॥. PH : 91005 93970,79976 63565. [V- 6164]

■ప్రముఖ SLSP Govt (R) సంస్థ నందు పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 7th, 10th, ITI డిప్లమో P/F చదివి ఖాళీగా ఉన్న వారు కావలెను. Age: 17to26. జీతం: 5to15 వేలు వరకు. నోఫీజు, రూంఫ్రీ. 78938 33149 [R-857699]

■ డైరెక్ట్ జాయినింగ్ నూతనంగా ప్రారంభించిన కం॥లో టింలీడర్స్, ఇంచార్జిలు, సూపర్‌వైజర్లు, I.T.I హెల్పర్లు కావలెను.జీతం 10,000 పైన + OTఅదనం, +బోనస్ 2 వేలు రూం+మీల్స్ ఫ్రీ Q: 5th toడిగ్రీ ఆన్‌లైన్ సం॥7095654878. [C-699310]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286317, 7097286312. [H-695926]

■ పెద్ద వారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/- ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■ప్రయివేట్ బ్యాంకులలో మరియు ప్రముఖ ఆర్థిక సంస్థలో, ఫైనాన్స్ సెక్టార్‌లో ఉద్యోగ అవకాశములు కలవు. వయస్సు: 18-35 సం॥లు, అర్హత: ఇంటర్ to పి.జి. సెల్: 76599 26030. [R-155]

■కాకినాడ, సర్పవరం జంక్షన్, సూర్య గ్లోబల్ హాస్పటల్ ప్రక్కన ఆరోగ్య మెడికల్స్ నందు పనిచేయుటకు ఫార్మాస్టిక్ కమ్ సేల్స్‌మెన్ మరియు సీనియర్ సేల్స్‌మెన్స్ కావలెను. ఫోన్ : 0884-2346677. [R-13629]

■ప్రయివేట్ బ్యాంకులలో మరియు ప్రముఖ ఆర్థిక సంస్థలో, ఫైనాన్స్ సెక్టార్‌లో ఉద్యోగ అవకాశములు కలవు. వయస్సు: 18-35 సం॥లు, అర్హత: ఇంటర్ to పి.జి. సెల్: 76599 26030. [R-155]

■కాకినాడ, సర్పవరం జంక్షన్, సూర్య గ్లోబల్ హాస్పటల్ ప్రక్కన ఆరోగ్య మెడికల్స్ నందు పనిచేయుటకు ఫార్మాసిస్ట్ కమ్ సేల్స్‌మెన్ మరియు సీనియర్ సేల్స్‌మెన్స్ కావలెను. ఫోన్ : 0884-2346677. [R-13629]

■జాబ్ గ్యారెంటి మీ జిల్లాలో నూతనంగా ప్రారంభించిన కం॥లో సూపర్‌వైజర్లు, టింలీడర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్లు కావలెను. జీ॥10,000 పైన OT+బోనస్ 2వేలు రూం+మీల్స్ ఫ్రీ సం॥ 9703417043, 8367642170 [C-699302]

■మీ జిల్లాల్లోని ఏరియాల్లో గల కం॥లకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, టీమ్‌లీడర్స్ ITI ఆల్‌ట్రేడర్స్ కావలెను. జీతం : 12,600/- OTతో 18000/-,బోనస్ 2500/- రూం+భో॥ ఫ్రీ. ఫోన్ : 99639 80829, 99513 57728. [V- 306]

■గన్నవరం, రేణిగుంట, విశాఖపట్నం, రాజమండ్రి, HYDలో పనిచేయుటకు లోడింగ్ సూ॥వైజర్స్-64, హౌస్‌కీపింగ్ సూ॥వైజర్స్-52, ట్రాలి సూ॥వైజర్స్-48, లోడర్స్ స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age:18-35, Q: 7th- డిగ్రీ రూం+మీల్స్ ఫ్రీ. 95423 73962, 95423 27384 [G-551]

■రాజమండ్రి, విశాఖపట్నం, రేణిగుంట, గన్నవరం, Hydలలో పనిచేయుటకు సూ॥వైజర్స్, లోడర్స్, లోడింగ్ సూ॥వైజర్స్, హౌస్ కీపర్స్, ట్రాలీ సూ॥వైజర్స్, ఇన్‌చార్జెస్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,500 OTతో 18,000/- బోనస్ 2 వేలు రూం+బో॥ఫ్రీ. ఫోన్ : 99894 05910 / 77996 87165. [V- 304]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మోడీ, బాబు పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

- ప్రజా పోరాటాలకు సీపీఎం అండగా ఉంటుంది
- నగరంలో భారీ ప్రదర్శన
- ఆకట్టుకున్న గిరిజన నృత్యాలు



బహిరంగ సభలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కృష్ణమూర్తి

కోటగుమ్మం (రాజమహేంద్రవరం): ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని, ప్రజా పోరాటాలకు సీపీఎం అండగా ఉంటుందని సీపీఎం నాయకులు భరోసా ఇచ్చారు. సీపీఎం జిల్లా మహాసభల్లో భాగంగా రాజమహేంద్రవరంలోని సుబ్రహ్మణ్య మైదానంలో గురువారం రాత్రి బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దడాల సుబ్బారావు, ఎం.కృష్ణమూర్తి, మిడియం బాబూరావు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ప్రజలు ఉద్యమిస్తేనే ప్రభుత్వాలు దిగి వస్తాయన్నారు. మన్యంలో గిరిజనుల హక్కులను ప్రభుత్వం హరిస్తోందన్నారు. రిజర్వేషన్ల పేరుతో గిరిజన తెగల మధ్య తగాదా పెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రేషన్ దుకాణాలను ఎత్తివేసి రిలయన్స్, బిగ్ బజార్, హెరిటేజ్ వంటి కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందన్నారు. పోలవరం నిర్వాసితులను ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. బ్యాంకుల్లో డబ్బు దాచుకునే స్వేచ్ఛ ప్రజలకు లేకుండా చేస్తున్నారన్నారు. విదేశాలు తిరగడం మానేసి ముఖ్యమంత్రి చంద్రబాబు త్రిపుర రాష్ట్రం వెళ్లాలని సలహా ఇచ్చారు. ప్రాజెక్టుల పేరుతో గిరిజనులను ముంచడం అభివృద్ధి అవుతుందా అని ప్రశ్నించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీరుగార్చాయన్నారు. ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చౌక దుకాణాల్లో 8 సరుకులు ఇచ్చారని, అదే సమయంలో పశ్చిమ బెంగాల్‌లో అప్పటి ముఖ్యమంత్రి జ్యోతిబసు 14 సరుకులు ఇచ్చారన్నారు. అయితే ప్రస్తుతం మన ముఖ్యమంత్రి చంద్రబాబు రేషన్ దుకాణాల్లో కేవలం బియ్యం తప్ప మరేమీ ఇవ్వడం లేదన్నారు. భవిష్యత్తులో ఆ బియ్యం కూడా ఇవ్వరన్నారు. జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. సీపీఎం నాయకులు టీఎస్ ప్రకాష్, చిచ్చడి మురళి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్యాలు

సీపీఎం జిల్లా మహాసభల సందర్భంగా నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. కోటపల్లి బస్టాండ్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన మెయిన్ రోడ్డు మీదుగా పుష్కరేవు నుంచి సుబ్రహ్మణ్య మైదానం వరకూ సాగింది. ఈ సందర్భంగా చేసిన కొమ్ముడోల నృత్యం, రేల నృత్యం, ప్రజా నాట్య మండలి కళాకారుల డప్పు వాయిద్యాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

చంద్రబాబూ...ప్రగల్భాలు ఆపండి

- వైఎస్సార్ హయాంలో ప్రాజెక్ట్‌లేనని ప్రజలు గుర్తిస్తున్నారు
- తాంత్రిక పూజలకు పాల్పడుతున్న చంద్రబాబు
- జక్కంపూడి విజయలక్ష్మి ఎద్దేవా



రామచంద్రపురంలో పర్యటిస్తున్న జక్కంపూడి విజయలక్ష్మి

సీతానగరం (రాజానగరం): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రగల్భాలు మానుకోవాలని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం రామచంద్రపురంలో ఇంటింటికీ వెళ్లి నవరత్నాల కార్యక్రమంలో పాల్గొన్న విజయలక్ష్మి విలేకరులతో మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా చెప్పినందుకు పులివెందుల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీపై చంద్రబాబు బెదిరింపు ధోరణి ఏమిటని ప్రశ్నించారు. గండికోట ప్రాజెక్ట్ నుంచి చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు నీటిని తరలించడానికి దివంగత వైఎస్సార్ హయాంలో రూ.1,100 కోట్లు ఖర్చు చేసి 85 శాతం పనులు పూర్తి చేశారని గుర్తు చేశారు. లోకేష్‌కు ఏదో ఒనగూరాలని తాంత్రిక పూజలకు చంద్రబాబు సిద్ధపడ్డారని, నిజం చెప్పిన అర్చకుడిని పోలీసుల ఆధీనంలో ఉంచారని దుయ్యపట్టారు.వైఎస్సార్ హయాంలో రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబం లబ్ధిపొందిందని, చంద్రబాబు హయాంలో ప్రజలు దోపిడీకి గురవుతున్నారని అన్నారు.

జన్మభూమికి ప్రజాస్పందన పూజ్యం

వైఎస్సార్ సీపీ కాకినాడ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు కన్నబాబు



రచ్చబండలో మాట్లాడుతున్న పార్టీ కాకినాడ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు కన్నబాబు. చిత్రంలో నాయకులు కొప్పన మోహనరావు, పెండెం దొరబాబు, చలమలశెట్టి సునీల్

గొల్లప్రోలు: రాష్ట్రప్రభుత్వం ఆర్భాటంగా నిర్వహిస్తోన్న జన్మభూమి కార్యక్రమానికి ప్రజాస్పందన లేకుండాపోయిందని, దీంతో ఆ సభలకు డ్వాక్రా మహిళలను, విద్యార్థులను తరలిస్తున్నారని వైఎస్సార్ సీపీ కాకినాడ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు ఆక్షేపించారు. పట్టణంలో నిర్వహించిన రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమాలకు పార్టీ శ్రేణులు, పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రభుత్వం ఎన్ని కుతంత్రాలు పన్నినా పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి అకుంఠిత దీక్షతో చేస్తున్న పాదయాత్రకు ప్రజలు నీరాజనాలు పడుతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ కన్వీనర్ దొరబాబును గెలిపించాలని కోరారు. కాకినాడ పార్లమెంటరీ కోఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్,మాజీ మంత్రి కొప్పన మోహనరావు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ పెండెం దొరబాబు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తూర్పారపట్టారు. పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ కో ఆర్డినేటర్ పర్వత ప్రసాద్, యువత రాష్ట్ర ప్రధానకార్యదర్శి మాదిరెడ్డి దొరబాబు, ప్రచారకమిటీ ప్రధానకార్యదర్శి రావూరి వెంకటేశ్వరరావు, నియోజకవర్గపరిధిలోని పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

భీమా కోరెగావ్ సందర్శకులపై దాడికి నిరసన



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న దళిత, ప్రజా సంఘాలు, వామపక్షాల నాయకులు

కాకినాడ రూరల్: మహారాష్ట్రలోని భీమా కొరగావ్ అమరవీరులకు నివాళులర్పిస్తున్న అంబేడ్కరీయులు, బౌద్ధులపై ఆర్‌ఎస్‌ఎస్, శివసేన దాడులు చేసి హింసకు ప్రేరేపించిన ఘటనలకు నిరసనగా గురువారం కలెక్టరేట్ వద్ద దళిత, ప్రజా సంఘాలు, వామపక్షాలు ధర్నా నిర్వహించాయి. సందర్శకులపై దాడులు జరుగుతాయని తెలిసినా మహారాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూసిందని ఆర్పీఐ సీనియర్ నాయకులు అయితాబత్తుల రామేశ్వరరావు విమర్శించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి కేఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మార్చివేస్తామని నాయకులు ప్రకటనలు చేస్తూ నేడు మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయించుకోవడం కోసం గత చరిత్రను మరుగున పరిచే చర్యలు చేపట్టాయన్నారు. ఎస్సీ, ఎస్టీ యునైటెడ్ ఫోరం కాకినాడ అధ్యక్ష, కార్యదర్శులు గుడాల కృష్ణ, తుమ్మల నూకరాజు మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్ గుండాల దాడులు చూస్తూ ఊరుకోబోమని దళితులపై దాడులు చేస్తే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. బీజేపీలో పనిచేస్తున్న దళితులు బయటకు రావాలని పిలుపునిచ్చారు. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు సబ్బతి ఫణీశ్వరరావు, జనచైతన్య మండలి నాయకులు పి.పావన ప్రసాద్ మాట్లాడుతూ అన్ని సంఘాలు ఐక్యంగా పోరాడాలని, ముంబయిలో 250 సంఘాలు ఐక్యంగా బంద్ పాటించడాన్ని పరిగణనలోకి తీసుకోవాలని పిలుపునిచ్చారు. ధర్నా అనంతరం ఇంద్రపాలెం వంతెన సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఇంద్రపాలెం బ్రిడ్జి వద్ద రాస్తారోకో చేశారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం టౌన్ కార్యదర్శి సీహెచ్ అజయ్‌కుమార్, పంచాయతీరాజ్ యూనిట్ నాయకులు బి.రత్నం, బీఎస్పీ నాయకులు క్రిస్టాఫర్, దళిత సత్తా నాయకులు కామేశ్వరరావు, కె.రవికుమార్, ఎం.సుబ్బారావు, వాకలపూడి ఎంపీటీసీ సభ్యురాలు ఇసుకపట్ల లక్ష్మీకుమారి, జిల్లా ఐద్వా కార్యదర్శి సీహెచ్ రమణి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం.వీరలక్ష్మి, కేవీపీఎస్ టౌన్ నాయకులు మెలిమి డేవిడ్, సత్యానందం, బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు నాయకత్వం వహించారు. పూణే–కొరేగావ్ అల్లర్లలో మతోన్మాదుల చేతిలో హత్యకు గురయిన రాహుల్ బాబాజీఫతంగలే మృతికి నివాళులు అర్పించారు. అనంతరం డీఆర్వో నాగేశ్వరరావును కలసి వినతిపత్రం అందజేశారు.

ప్రజాఉత్సవాలకు యానాం ముస్తాబు

- 6 నుంచి 8వ తేదీ వరకు నిర్వహణ
- ప్రతి రోజూ సాంస్కృతిక కార్యక్రమాలు
- హైలైట్‌గా నిలువనున్న ఫలపుష్ప ప్రదర్శన


ఫలపుష్ప ప్రదర్శనకు వేసిన ముఖద్వారపు సెట్


ఫలపుష్ప ప్రదర్శనకు తీసుకువచ్చిన మొక్కలు

యానాం: 16వ యానాం ప్రజాఉత్సవాలు, 19వ ఫలపుష్ప ప్రదర్శనకు యానాం పట్టణాన్ని ముస్తాబు చేస్తున్నారు. ఉత్సవాలు విజయంతం అయ్యేలా పుదుచ్చేరి ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి కృష్ణారావు పనులను పర్యవేక్షిస్తున్నారు. 6వ తేదీ నుంచి జరుగనున్న ఉత్సవాలు 8వ తేదీతో ముగుస్తాయి. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణసామి హాజరవుతున్నారు. మంత్రులు కందసామి, కమలకన్నన్, ప్రత్యేక రిప్రజెంటేటివ్ ఎ.జాన్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అశ్విన్‌కుమార్, డెవలెప్‌మెంట్ కమిషనర్ ఎ.అన్బరసు, ఆరోగ్యకార్యదర్శి కందవేలు, పర్యాటక కార్యదర్శి పి.పార్థిభన్, జిప్‌మెర్ డైరెక్టర్ సుభాష్‌చంద్రఫరీజా, డైరెక్టర్ డాక్టర్ కేవీ రామన్, చీఫ్ఇంజనీర్ వి.షణ్ముఘసుందరం, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ రామ్మూర్తి, కమిషనర్ గౌరీస రోజ తదితరులు హాజరుకానున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా 6న పార్వతి రవి ఘంటశాల శాస్త్రీయనృత్యం, అక్తర్ మేజిక్‌షో, ఆఫ్రికన్ సఫారీ కోబ్రా డ్యాన్స్, 7న కోల్‌కతా టీమ్ డ్యాన్స్, 8న ఎఎం శ్రీలేఖ, శ్రీకృష్ణ, గీతామాధురి తదితరులు పాల్గొనే ఆర్కెస్ట్రా జరుగుతుంది.

ప్రముఖులకు సత్కారం : ప్రజా ఉత్సవాల సందర్భంగా పలువురిని సత్కరించనున్నారు. ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, కేంద్రీయ హిందీ సమితి సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, డైరెక్టర్ బి.సుకుమార్, ప్రముఖకవి శిఖామణి, ఓల్డ్ ఏజ్ హోమ్ కో ఆర్డినేటర్ పెసల గంగయ్య, ఉమా ఎడ్యుకేషనల్ సంస్థ సలహాదారు నున్న రామకృష్ణారావు, ఐఆర్‌ఎస్ కేడర్ ఎంయు శ్రీరామ్‌వినయ్, మేజర్ ఓలేటి వీరనరేష్, ఎడిటర్ కె.శ్రీనివాస్, భరతనాట్య నృత్యకళాకారిణి పార్వతి రవిఘంటశాలను సత్కరించనున్నారని పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, వ్యవసాయశాఖ డీడీ కె.శివశంకర మురుగన్ గురువారం విలేకరులకు తెలిపారు.

6న ఎస్సీ, ఎస్టీలకు జాబ్‌మేళా

ముమ్మిడివరం: అనాతవరం ప్రసిద్ధ ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 6న ఏపీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ , వికాస్ సంయుక్త ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కమిషన్ చైర్మన్ కారెం శివాజీ తెలిపారు. ఆయన ముమ్మిడివరంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. 10వ తరగతి నుంచి పోస్టుగాడ్యుయేట్ వరకు జాబ్ మేళాలో పాల్గొని ఉపాధి అవకాశాలు పొందవచ్చునన్నారు. ఈ మేళాలో 36 ప్రైవేటు కార్పొరేట్ సంస్థలు పాల్గొంటాయన్నారు.

7న పోలవరంపై పాదయాత్ర

మండపేట: పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల ఏడో తేదీన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధవళేశ్వరం నుంచి పాదయాత్ర చేపడుతున్నట్టు పీసీసీ అధికార ప్రతినిధి కామన ప్రభాకరరావు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పాదయాత్ర పోస్టర్‌ను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుదుచ్చేరి సీఎం వి.నారాయణసామి పాదయాత్రను ప్రారంభిస్తారన్నారు. 10న పోలవరంలో సామూహిక సత్యాగ్రహం నిర్వహిస్తామని చెప్పారు.

గిరిజన విద్యార్థుల ప్రతిభ

రంపచోడవరం: బెంగళూరులో వివేకానంద యోగా యూనివర్సిటీ, హిమలయా యోగా ఒలంపియాడ్ సంయుక్తంగా నిర్వహించిన జాతీయస్థాయి యోగా పోటీల్లో ఆరుగురు గిరిజన విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించి అంతర్జాతీయ యోగా పోటీలకు ఎంపికయ్యారు. ప్రణవ సంకల్ప యోగా సమితి వ్యవస్థాపకులు పతంజలి శ్రీనివాస్ గురువారం ఈ విషయం తెలిపారు.

మొక్కలను సాగుచేస్తే రైతులు కాదా?

● విద్యుత్ బిల్లుల కోసం ఇబ్బందులు సృష్టించడం తగదు ● నర్సరీ రైతుల ఆవేదన



సమావేశంలో మాట్లాడుతున్న కడియం నర్సరీ అసోసియేషన్ అధ్యక్షుడు చంటి. చిత్రంలో ఐఎన్‌ఏ అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యం తదితరులు. మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్ గిరజాల

కడియం (రాజమహేంద్రవరం రూరల్): మొక్కలను సాగు చేసేవారు రైతులు కాదంటూ ప్రభుత్వం చెప్పడం దారుణమని నర్సరీ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ బిల్లుల సమస్యపై కడియపులంక నర్సరీ అసోసియేషన్ కార్యాలయం వద్ద గురువారం రైతులు మరోసారి సమావేశమయ్యారు. పలువురు రైతులు మాట్లాడుతూ అధికారులు సైతం స్థానిక రైతులను గురించి చులకనగా మాట్లాడుతున్నారన్నారు. అధికార టీడీపీకి చెందిన రైతులు బిల్లులు వేసినా అభ్యంతరం చెప్పరని.. ఆందోళన చేసే రైతులందరినీ వైఎస్సార్ సీపీ వారని చెప్పి పోలీసులతో అడ్డుకుంటామని స్వయంగా విద్యుత్‌శాఖ అధికారులే చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పూలు, పండ్లు పండిస్తూ వాటికంటే భిన్నంగా ఆలోచించి కడియం ప్రాంతంలోని నర్సరీ రైతులు మొక్కల సాగు వైపు మళ్లారన్నారు. కానీ ప్రభుత్వం వీరిని రైతులుగా గుర్తించకుండా, వ్యాపారులుగా చూస్తుండడం దారుణమన్నారు. వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్ గిరజాల వీర్రాజు (బాబు) మాట్లాడుతూ నాలుగేళ్లుగా రైతులను బిల్లులు కట్టమని ఒత్తిడి తెస్తున్నప్పటికీ అసోసియేషన్‌పై ఉన్న గౌరవంతో తాము కలుగ జేసుకోలేదన్నారు. కానీ ఇప్పుడు సర్వీస్‌లు తొలగిస్తుంటే తాము అడ్డుకోవాల్సి వచ్చిందన్నారు. ఈ సమస్యకు పార్టీలను ఆపాదించడం సరిదన్నారు. సీఎం చంద్రబాబు తల్చుకుంటే కడియం ప్రాంత నర్సరీ రైతుల సమస్యను పరిష్కరించడం పెద్ద విషయమేమీ కాదన్నారు. సమావేశంలో ఇండియన్ నర్సరీమెన్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్ల సుబ్రమ్మణ్యం, కడియం నర్సరీ అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లా సత్యనారాయణ (చంటి), నర్సరీ రంగ ప్రముఖులు తాడాల వీరాస్వామి, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కొత్తపల్లి నాగశివాజీ, సభ్యులు సింగంశెట్టి శ్రీనివాసు, నర్సరీ రైతులు పాటంశెట్టి ప్రకాశరావు, ముద్రగడ జెమి, మురమండ సర్పంచ్ ఈదర పాపారావు మాట్లాడారు. నర్సరీ అసోసియేషన్ కార్యదర్శి బొర్సు సుబ్బారాయుడు మాట్లాడుతూ విద్యుత్ సమస్య పరిష్కారానికి అసోసియేషన్ ద్వారా తాము చేపట్టిన కార్యక్రమాలను రైతులకు వివరించారు.

యథావిధిగా రేవులో కార్యకలాపాలు

కాకినాడ: కాకినాడ యాంకరేజ్‌పోర్టులో కార్మికులు, బార్జి యజమానులకు మధ్య నెలకొన్న వివాదం పరిష్కారమైంది. బార్జి యజమానులు, కార్మికుల సమావేశంలో ఇరువర్గాల మధ్య ఏర్పడిన వివాదం సమ్మెకు దారితీసింది. దీంతో రేవులో ఎగుమతులకు అవాంతరం ఏర్పడింది. ఎమ్మెల్యే వనమాడి సమక్షంలో గురువారం ఇరువర్గాల మధ్య జరిగిన సమావేశంలో రాజీ కుదిర్చారు. దీంతో కార్మికులు సమ్మె విరమించి విధులకు హాజరయ్యారు.

ఏపీపీగా కనకలింగేశ్వరరావు

కాకినాడలీగల్: రాజమహేంద్రవరం 8వ అదనపు జిల్లా కోర్టుకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కండేటి కనకలింగేశ్వరరావును నియమిస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఏఆర్ అనురాధ గురువారం జీవో విడుదల చేశారు. ఏపీపీ పదవీకాలం మూడు సంవత్సరాలు ఉంటుంది. ఆయన రాజమహేంద్రవరం న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు.

సీపీఎస్ రద్దే అజెండా

ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ ఆశీర్వాదం



సీపీఎస్ రద్దుకు ఉద్యమిస్తామని నినదిస్తున్న ఉద్యోగ సంఘాల ప్రతినిధులు

కాకినాడ రూరల్: ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సామాజిక భద్రతకు విఘాతం కలిగించే కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానం రద్దే ప్రధాన అజెండాగా పెన్షన్ సాధన సమితి కార్యక్రమాలను నిర్వహిస్తుందని, తమ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సీపీఎస్ రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ బూరిగ ఆశీర్వాదం స్పష్టం చేశారు. గురువారం కాకినాడ ఏపీఎన్‌జీవో హోంలో జరిగిన పెన్షన్ సాధన సమితి జిల్లా సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 16న విజయవాడలో ఏపీఎన్‌జీవో, ఫాక్టో, జాక్టో, ఏపీసీఎస్‌యూఎస్ యూనియన్లు సంయుక్తంగా ఐక్యవేదిక ఏర్పాటు చేశాయన్నారు. రాష్ట్ర స్థాయిలో స్టీరింగ్ కమిటీ జేఏసీ చైర్మన్ పి.అశోక్‌బాబు కన్వీనర్‌గా ఉన్నారన్నారు. మూడు దశల ఉద్యమ కార్యాచరణ ఖరారైందని దీనిలో భాగంగా తొలిదశగా జనవరి 9వ తేదీన తాలూకా కేంద్రాల్లో ధర్నా నిర్వహించనున్నట్టు ఆశీర్వాదం తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమాలను ఉద్యోగస్తులంతా విజయవంతం చేయాలన్నారు. జేఏసీ కన్వీనర్ టి.కామేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటి వరకు పాయలు, పాయలుగా ఉన్న ఉద్యమం ఒకే తాటిపైకి రావడం మంచి పరిణామమన్నారు. సీపీఎస్‌పై పోరాటాలను భవిష్యత్తులో మరింత ఉధృతం చేస్తామన్నారు. ఫాప్టో జిల్లా చైర్మన్ డీవీ రాఘవులు, జేఏసీ కో చైర్మన్ పీఎన్‌వీవీ సత్యనారాయణ, ఏపీటీఎఫ్ నాయకులు వై.వెంకటరాజు, కె.ధర్మరాజు, రాష్ట్ర ఏపీఎన్‌జీవో ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాస్, జిల్లా ఏపీఎన్‌జీవో కార్యదర్శి ఎండీ జియావుద్దీన్ సీపీఎస్ రద్దుకు జరిగే పోరాటాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లాలోని అన్ని తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

గోదావరిలో వ్యక్తి మృతదేహం



రాజమహేంద్రవరం క్రైం: పుష్కర ఘాట్ వద్ద సుమారు 50 ఏళ్ల వ్యక్తి మృతదేహం గుర్తించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

నారాయణపురం ఆర్టీఓ కార్యాలయం ఎదురుగా నడిచి వెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తిని కారు ఢీకొంది. ఈ ఘటనలో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రకాష్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

బెల్లం నిల్వల స్వాధీనం

తాడితోట: ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు భారీస్థాయిలో బెల్లం నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. ఆ శాఖ సూపరింటెండెంట్ ఎన్. సుర్జిత్ సింగ్ ఆదేశాల మేరకు ఈఎస్‌టీఎఫ్ సీఐ నిక్సన్ ఆధ్వర్యంలో రాజానగరం మండలం తోకాడ గ్రామంలోని గండి సూర్యనారాయణకు చెందిన అద్దెఇంటిపై దాడి చేశారు. అక్కడ 2,900 కేజీల నల్లబెల్లం, 384 కేజీల తెల్లబెల్లం, 25 కేజీల అమ్మోనియం, 20 కేజీల పంచదార, 35 లీటర్ల సారా, ఒక ఎలక్ట్రికల్ కాటాను స్వాధీనం చేసుకున్నారు.


బహిరంగ మలవిసర్జనతో అనర్థాలు



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

రాజమహేంద్రవరం కల్చరల్: ఆంధ్రకేసరి సెంటినరీ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు బహిరంగ మలవిసర్జనకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించారు. కళాశాల పరిసర ప్రాంతాలలో పర్యటించి, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన వలన కలిగే అనర్థాలను వివరించారు. కళాశాల జన్మభూమి కోఆర్డినేటర్ ఆర్.రాజబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి.. సినిమా



శ్యామల :	మళ్లీరావా
కుమారి :	ఎంసిఎ
అనుశ్రీ :	ఒక్కక్షణం
రంభ :	2 కంట్రీస్
ఊర్వశి :	మళ్లీరావా
మేనక :	జుమంజి
గీతా అప్సర :	ఎంసిఎ
అశోక :	ఎంసిఎ
స్వామి :	హలో
సూర్య :	ఒక్కక్షణం
సూర్యమినీ :	జుమంజి
నాగదేవి :	జవాన్
శివజ్యోతి :	2 కంట్రీస్
రాజా :	ఎంసీఏ

నామవరం

వీఎస్ మహల్ :	ఎంసిఎ

ధవళేశ్వరం

మురళీకృష్ణ :	హలో

కడియం

వెంకటసూర్య:	ఎంసిఎ
విజయ :	ఒక్కక్షణం

ప్రశాంతతను భంగపరిచేందుకు కుట్ర

వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ రౌతు

దానవాయిపేట: నగరంలో ప్రశాంతతను భంగం చేయడానికి కొందరు ఆకతాయిలు కుట్ర పన్నుతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిటీ కో ఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు అన్నారు. ఆజాద్ చౌక్ సెంటర్‌లోని మసీద్ మౌజన్ ఇంటి కర్టెన్‌కు కొందరు గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం అర్ధరాత్రి నిప్పుపెట్టారు. ఈ విషయం బయటకు రావడంతో రౌతు సూర్యప్రకాశరావు, ఫ్లోర్ లీడర్ మేడపాటి షర్మిలా రెడ్డి తదితరులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. రౌతు మాట్లాడుతూ లాలాచెరువు ఘటన మరువకముందే మరో మౌజన్ ఇంటి వద్ద ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. మసీదులు, మైనార్టీల భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాటం రజనీకాంత్, ఉప్పాడ కోటారెడ్డి, పెంకే సురేష్, ఆరీఫ్ పాల్గొన్నారు.



మౌజన్ ఇంటిని పరిశీలిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



రాఘవులుకు నియామక పత్రం అందజేస్తున్న రౌతు సూర్యప్రకాశరావు

రూ. 2 వేల పింఛన్‌తో దివ్యాంగులకు చేయూత

దానవాయిపేట: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన నవరత్నాలలో దివ్యాంగులకు రూ.2 వేలు పింఛను ఉందని, దానితో దివ్యాంగులకు చేయూత లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే, పార్టీ సిటీ కో ఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు అన్నారు. గురువారం జాంపేటలోని పార్టీ నగర కార్యాలయంలో దివ్యాంగుల విభాగం నగర కన్వీనర్‌గా నియమితులైన దొడ్డా రాఘవులకు నియామక పత్రం అందజేశారు. దొడ్డా రాఘవులు మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్‌లో 3 శాతం రిజర్వేషన్, ఫీజు రాయితీ, పరీక్ష ఫీజు రాయితీ వంటి ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉన్నాయని, ఐతే ఇవేవీ అందడం లేదన్నారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ఉదయం పదకొండు గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటానన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, త్వరలోనే దివ్యాంగుల కమిటీ వేస్తామన్నారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ మేడపాటి షర్మిలా రెడ్డి, నగర మహిళ అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ, అధికార ప్రతినిధి కానుబోయిన సాగర్, వివిధ విభాగాల రాష్ట్ర, జిల్లా, నగర కమిటీ కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, కన్వీనర్లు మార్తి నాగేశ్వరరావు, ఉప్పాడ కోటారెడ్డి, మోహిద్దీన్ పిచ్చాయ్, కాటం రజనీకాంత్, గుదే రఘు నరేష్, పెంకే సురేష్, నీలం గణపతి, కుక్కా తాతబ్బాయి, ఎం.సునీల్ పాల్గొన్నారు.

స్కేటింగ్‌లో 'భారతీయ భవన్స్' ప్రతిభ



విద్యార్థులు, కోచ్‌ను అభినందిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం రూరల్: మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో రోలర్ రిలే స్కేటింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గతేడాది డిసెంబర్ 27 నుంచి 29 వరకూ జాతీయ స్కేటింగ్ పోటీలు నిర్వహించారు. వీటిలో నామవరం భారతీయ విద్యాభవన్స్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. తొమ్మిదో తరగతి విద్యార్థి ఈ.మోహన్ సాయి 300 మీటర్లు విభాగంలో రజితం, 500 మీటర్ల విభాగంలో బంగారు పతకం, 1000 మీటర్ల విభాగంలో రజతం, స్కేతలన్ రిలే విభాగంలో రజత పతకాలు సాధించాడు. అలాగే తొమ్మిదో తరగతికి చెందిన ఎస్.హర్షవర్ధన్, ఆరో తరగతికి చెందిన మహ్మమద్ దేలా, నాలుగో తరగతికి చెందిన తనుష్ వివిధ విభాగాల్లో బంగారు, రజత, తామ్ర పతకాలు సాధించారు. విజేతలను, స్కేటింగ్ కోచ్ లక్ష్మణ్‌ను పాఠశాల చైర్మన్ చెరుకువాడ శ్రీరంగనాథరాజు, డైరెక్టర్ ఈవీ శేషగిరిరావు అభినందించారు.

విద్యుత్ బ్లడ్ డోనర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న హెచ్‌వై దొర

దానవాయిపేట: విద్యుత్ బ్లడ్ డోనర్స్ అండ్ వలంటరీ అసోసియేషన్ టేబుల్ క్యాలెండర్ 2018 ఆవిష్కరణ గురువారం స్థానిక షెల్టాన్ హోటల్లో జరిగింది. కార్యక్రమానికి ఏపీ ఈపీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ హెచ్‌వై దొర ముఖ్యఅతిథిగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బి.శేషుకుమార్, ఎస్ఈలు వైఎస్ఎన్ ప్రసాద్, సత్యనారాయణ రెడ్డి, సీఎండీ చైతన్య వర్మ, అసోసియేషన్ అధ్యక్షులు జి.శ్యాంబాబు, ఉపాధ్యక్షులు పి.రామారెడ్డి, కార్యదర్శి దాట్ల శ్రీధర్ వర్మ పాల్గొన్నారు.

ఎర్రదండు కదిలింది

కోటగుమ్మం: రాజమహేంద్రవరంలోని సుబ్రహ్మణ్య మైదానంలో గురువారం రాత్రి సీపీఎం జిల్లా మహాసభల్లో భాగంగా బహిరంగ సభ నిర్వహించారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దడాల సుబ్బారావు, ఎం.కృష్ణమూర్తి, మిడియం బాబూరావు మాట్లాడారు. ముందుగా పార్టీ నాయకులు నగరంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఫొటోలు : గరగ ప్రసాద్



విప్లవ గీతాలు పాడుతున్న దృశ్యం



ప్రదర్శన నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు



కళాకారుల నృత్య ప్రదర్శనలు

What can you say about their slope?



యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల


CO-ORDINATE GEOMETRY

Section Formula


The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A (x_1, y_1) and B (x_2, y_2) internally in the ratio $m_1 : m_2$ are:

$$\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2+x_1}{k+1}, \frac{ky_2+y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points A(x_1, y_1) and B (x_2, y_2) are: $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices A(x_1, y_1), B(x_2, y_2) and C(x_3, y_3) are $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.



- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A (x_1, y_1), B (x_2, y_2) and C (x_3, y_3) is the numerical value of expression $=\frac{1}{2}|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)|$
- Area of ΔAOB with vertices A(x_1, y_1), B (x_2, y_2) and O (0, 0) is the numerical value of the expression $=\frac{1}{2}|x_1y_2-x_2y_1|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $=\frac{1}{2}|ab|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD



Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC = $\sqrt{s(s-a)(s-b)(s-c)}$ where $s=\frac{a+b+c}{2}$

Slope:

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points (x_1, y_1) and (x_2, y_2) is $m=\frac{y_2-y_1}{x_2-x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

Model Problems

1. Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

Sol: Given points (–1, 7), (4, –3)
given ratio 2 : 3 = $m_1 : m_2$
Let P(x, y) be the required point
Using the section formula

$$P(x, y)=\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

$$\Rightarrow\left(\frac{2(4)+3(-1)}{2+3}, \frac{2(-3)+3(7)}{2+3}\right)$$

$$\Rightarrow\left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right)\Rightarrow\left(\frac{5}{5}, \frac{15}{5}\right)\Rightarrow(1,3)$$

2. If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP=\frac{3}{7}AB$, P lies on the segment AB.

A. We have $AP=\frac{3}{7}AB \Rightarrow \frac{AP}{AB}=\frac{3}{7}$

$\frac{AP}{AP+PB}=\frac{3}{7}$ (∵ AB= AP+AB)

7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB

$\Rightarrow 4AP = 3PB \Rightarrow \frac{AP}{PB}=\frac{3}{4}$

So P divides AB in the ratio = 3 : 4
A= (–2, –2); B = (2, –4)
∴ Coordinates of P are

$$\left(\frac{3(2)+4(-2)}{3+4}, \frac{3(-4)+4(-2)}{3+4}\right)$$

$$P(x,y)=\left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right)\Rightarrow\left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

3. If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

A. Midpoint of the line segment joining A (x_1, y_1), B (x_2, y_2) is $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore (5,-2)=\left(\frac{\frac{x}{2}+x+1}{2}, \frac{\frac{y+1}{2}+y-3}{2}\right)$$

$$\Rightarrow\frac{\frac{x}{2}+x+1}{2}=5\Rightarrow\frac{x+2x+2}{4}=5$$

⇒ 3x+2 = 20 ⇒ x = 6

$$\frac{\frac{y+1}{2}+y-3}{2}=-2\Rightarrow\frac{y+1+2y-6}{4}=-2$$

⇒ 3y–5 = –8 ⇒ 3y = –8+5 ⇒ y = –1.



4. The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

A. Centroid of (x_1, y_1), (x_2, y_2) and (x_3, y_3) = $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

i.e. $(0,0)=\left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right)$

$(0,0)=\left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right)\Rightarrow\frac{5+x}{3}=0\Rightarrow x=-5$

$\frac{y+1}{3}=0\Rightarrow y=-1$ ∴ (x, y) = (–5, –1)

5. If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

A. We know that diagonals of parallelogram bisect each other.
Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)
So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

i.e. $\left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$

$\Rightarrow\left(\frac{15}{2}, \frac{5}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{5}{2}\right)\Rightarrow\frac{8+p}{2}=\frac{15}{2}$

$\Rightarrow p=15-8=7$ ∴ p = 7

7. Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

A. Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)
slope of AB = $\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{(1.3)-(-3.7)}{-2.4-(-1.4)}$

$=\frac{1.3+3.7}{-2.4+1.4}=-5$

8. Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

A. Slope of AB = $\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{-2-8}{(-2)-(-2)}=\frac{-10}{0}=$ underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

6. Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

A. Area of triangle

$=\frac{1}{2}|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)|$

$=\frac{1}{2}|0(0-2)+3(2-0)+0(0-0)|$

$=\frac{1}{2}|6|$ = 3 sq.units

Note: Area of the triangle whose vertices are(0,0), (x_1,y_1), (x_2,y_2) is:

$=\frac{1}{2}|x_1y_2-x_2y_1|$

9. If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

A. The coordinates of the centroid G of ΔABC $\left(\frac{(-1)+0+(-5)}{3}, \frac{3+4+2}{3}\right)=(-2,3)$

Since G lies on the median x–2y + k = 0,
⇒ Coordinates of G satisfy its equation
∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

10. Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

A. Given points P (2, 5) and Q (x, 3)
Slope of $\overline{PQ}$ is 2

i.e. $2=\frac{y_2-y_1}{x_2-x_1}\Rightarrow 2=\frac{3-5}{x-2}\Rightarrow 2=\frac{-2}{x-2}$

⇒ – 2 = 2(x–2) ⇒2x = 2 ⇒ x = 1.

11. The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

A. Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)
Let the coordinates of other end be B (x, y) since C is the mid point of AB.

∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$\therefore\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)=(1,-3)\Rightarrow\frac{x+4}{2}=1$

$\Rightarrow\frac{x+4}{2}=1\Rightarrow x+4=2\Rightarrow x=-2$

$\Rightarrow\frac{y-1}{2}=-3\Rightarrow y=-5$

∴Other end point of daimeter is (–2, –5)

తూర్పుగోదావరి । శుక్రవారం । జనవరి । 5 । 2018 సాక్షి

'అనాటమీ ఆఫ్ ప్లాంట్స్' గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్
స్కూల్ అసిస్టెంట్,
బయోసైన్స్, జెడ్‌పీహెచ్‌ఎస్.

డీఎస్సీ
బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Triploblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
   1) అనెలిడ 2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్ 4) ఆర్థ్రోపోడ
2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
   1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ 3) అనెలిడ 4) పొరిఫెర
3. ద్విపార్శ్వ సౌష్టవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
   1) గుండ్రటి పురుగులు 2) బద్దె పురుగులు 3) వానపాములు 4) కీటకాలు
4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
   1) హెకెల్ 2) విట్టేకర్ 3) కోప్‌లాండ్ 4) లిన్నియస్
5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
   1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా 3) ఫంజి 4) మొనీరా
6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
   1) ఫంజి 2) మొనీరా 3) ప్రొటిస్టా 4) ప్లాంటే
7. 'ద్వినామీకరణం'లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
   1) ప్రజాతి 2) జాతి 3) ఉపజాతి 4) కుటుంబం
8. 'జాతి' అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
   1) లిన్నియస్ 2) హెకెల్ 3) జాన్‌రే 4) హుకర్
9. పరాషరుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
   1) ఆయుర్వేద గుణం 2) పుష్ప లక్షణం 3) ఆవాసం 4) ఏదీకాదు
10. వర్గీకరణ అంతస్తులో పెద్దది ఏది?
    1) రాజ్యం 2) వర్గం 3) కుటుంబం 4) రంగం
11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
    1) ప్రొటిస్టా 2) ఫంజి 3) మొనీరా 4) ప్లాంటే
12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
    1) ప్రొటిస్టా 2) మొనీరా 3) మెటాఫైటా 4) మెటాజోవా
13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
    1) మొనీరా 2) ప్రొటిస్టా 3) ఫంజి 4) ఎనిమేలియా
14. ఫంజి రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
    1) అన్నీ బహుకణ జీవులు
    2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
    3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
    4) పైవన్నీ సరైనవే
15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
    1) మొలస్కా 2) ఆర్థ్రోపోడ 3) అనెలిడ 4) పొరిఫెరా
16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
    1) ఇఖైనోడర్మట 2) మొలస్కా 3) అనెలిడ 4) ఆర్థ్రోపోడ
17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
    1) అనెలిడ 2) మొలస్కా 3) ఆర్థ్రోపోడ 4) ఇఖైనోడర్మట
18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
    1) అనెలిడ 2) ఇఖైనోడర్మట 3) మొలస్కా 4) ఆర్థ్రోపోడ
19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
    1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి 3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి
20. 'ద్వినామీకరణం'ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
    1) 1856 2) 1758 3) 1859 4) 1885
21. పట్టుపురుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
    1) లూయిస్ పాశ్చర్ 2) ఆంటోనీ వాన్ లివెన్ హుక్ 3) ఆచార్య మహేశ్వరి 4) టి.ఎస్. వెంకట్రామన్
22. 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ షుగర్‌కేన్ రీసెర్చ్' అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
    1) నాగ్‌పూర్ 2) పుణె 3) లక్నో 4) కటక్
23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
    1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్ 3) విలియమ్ హార్వే 4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
    1) జంతు భౌగోళిక శాస్త్రం 2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం 3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ
25. 'ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ' అని ఎవరిని పేర్కొంటారు?
    1) వెంకట్రామన్ 2) స్వామినాథన్ 3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ
26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
    1) ధనుర్వాతం 2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు 4) టైఫాయిడ్
27. MMR (Measles, Mumps, and Rubella) వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
    1) బాక్టీరియల్ 2) వైరల్ 3) 1, 2 4) ఫంగల్
28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
    ఎ) మలేరియా బి) బోదకాలు సి) డెంగ్యూ డి) మెదడువాపు
    1) ఎ, బి 2) ఎ, సి, డి 3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి
29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
    1) అతి శీతల 2) అతి ఉష్ణ 3) సాధారణ 4) 1, 2
30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
    1) కలరా బాక్టీరియా 2) క్షయ బాక్టీరియా 3) అల్సర్ బాక్టీరియా 4) ప్లేగు బాక్టీరియా
31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
    1) విల్కిన్‌సన్, మేయర్ 2) ఫ్లోరి, చైన్ 3) హార్వే, ఫలాడే 4) మాల్పీజీ, హార్వే
32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
    1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం 2) శరీర ధర్మ శాస్త్రం 3) అణుజీవ శాస్త్రం 4) జీవరసాయన శాస్త్రం
33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
    1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
    2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute)
    3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
    4) IARI, IISR
34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
    ఎ) NIN(National Institute of Nutrition)
    బి) NIO(National Institute of Oceanography)
    సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
    డి) NIV(National Institute of Virology)
    1) ఎ, డి 2) బి, సి 3) బి, డి 4) ఎ, సి
35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
    1) కుటుంబం 2) ప్రజాతి 3) జాతి 4) తరగతి
36. కింది వాటిలో 'జాతి'కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
    1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
    2) గతిశీలమైంది 3) స్థిరమైంది
    4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం
37. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్ c) ఎల్లాప్రగడ సుబ్బారావు d) జోనస్ సాల్క్
    ఆవిష్కరణ
    i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్ iii) పోలియో వ్యాక్సిన్ iv) మశూచి వ్యాక్సిన్
    1) a-ii, b-iii, c-iv, d-i
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-iv, b-iii, c-i, d-ii
    4) a-iii, b-ii, c-i, d-iv
38. కేంద్రకాన్ని 'సైటో బ్లాస్ట్' అంటారని ఊహించిన వారెవరు?
    1) రాబర్ట్ బ్రౌన్ 2) ష్లీడన్ 3) గాల్జీ 4) అరిస్టాటిల్
39. 'అనాటమీ ఆఫ్ ప్లాంట్స్' గ్రంథ రచయిత?
    1) నెహెమియా గ్రూ 2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్ 4) స్టీఫెన్ హేల్స్
40. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) సర్ రోనాల్డ్ రాస్ b) వాట్సన్, క్రిక్ c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్ d) హరగోవింద్ ఖొరానా
    నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
    i) 1902 ii) 1968 iii) 1945 iv) 1962
    1) a-i, b-iv c-iii, d-ii
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-iv, b-iii, c-i, d-ii
    4) a-iii, b-ii, c-i, d-iv
41. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) డార్విన్ b) చార్లెస్ లయెల్ c) మాల్థస్ d) రుడాల్ఫ్ విర్చోవ్
    గ్రంథం
    i) ఆమ్నిస్ సెల్యూలా డే సెల్యులే ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్ iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ iv) ఆన్ ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
    1) a-i, b-iv c-iii, d-ii
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-ii, b-iii, c-iv, d-i
    4) a-iii, b-ii, c-i, d-iv
42. జోనాస్ సాల్క్, అల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
    1) కేన్సర్ 2) టైఫాయిడ్ 3) పోలియో 4) డెంగ్యూ
43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదిలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
    1) ఇంధనాలు 2) ఎముకలు 3) పాదముద్రలు 4) శిలాజాలు
44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
    1) పంచానన్ మహేశ్వరి 2) టి.ఎస్. వెంకట్రామన్ 3) బీర్బల్ సహానీ 4) ఎం.ఎస్. స్వామినాథన్
45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
    1) రుడాల్ఫ్ విర్చోవ్ 2) థియోడర్ ష్వాన్ 3) లివెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్
46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం HCl లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
    1) ప్రొటిస్టా 2) మొనీరా 3) ప్లాంటే 4) ఫంజి
47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
    1) మమ్మేలియా 2) ఆర్థ్రోపోడ 3) ప్రోటోజోవా 4) నెమటోడ
48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
    1) సర్ రోనాల్డ్ రాస్ 2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్ 4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
49. 'మున్‌జెల్లీ' ఏ వర్గానికి చెందింది? *(DSC- 2004)*
    1) పొరిఫెర 2) టినోఫొర 3) ఇఖైనోడర్మట 4) నెమటోడ
50. 'స్లైమ్‌మోల్డ్స్' ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
    1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా 3) ఫంజి 4) మొనీరా

సమాధానాలు

1) 3	2) 3	3) 2	4) 3	5) 3
6) 3	7) 1	8) 3	9) 2	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 3
16) 4	17) 3	18) 2	19) 1	20) 2
21) 1	22) 3	23) 1	24) 1	25) 3
26) 4	27) 3	28) 4	29) 4	30) 3
31) 2	32) 2	33) 3	34) 4	35) 3
36) 3	37) 2	38) 2	39) 1	40) 1
41) 3	42) 3	43) 4	44) 1	45) 2
46) 2	47) 2	48) 3	49) 2	50) 3

నాన్నా చెప్పవా

నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?



నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.

నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు (H_2o)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదా ర్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.

పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండ టం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.


అంకెలు కలపండి రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



నుండి లోపలికి వెళ్లి నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

మీకు తెలుసా?

సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?




ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు–వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌర మండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అన్పిస్తుంది కదూ? అయినా ఇది నిజం.


సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడిలోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహంలోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్ట్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



పూరించండి





పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!



ముందే వచ్చిన సంక్రాంతి

రాజమహేంద్రవరం కల్చరల్: నగరంలోని విద్యా సంస్థలకు సంక్రాంతి పండుగ ముందే వచ్చింది. గురువారం రాజమహేంద్రి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. అమ్మాయిలు సంప్రదాయ వేషధారణలో సంక్రాంతి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. హరిదాసు మేళం, భోగిమంటలు, ముగ్గులు వేసి ఆట, పాటలతో సందడి చేశారు. కళాశాల కరస్పాండెంట్ టి.కె.విశ్వేశ్వర రెడ్డి, ప్రిన్సిపాల్ నాళం రజని పాల్గొన్నారు.



ప్లాస్టిక్ రహిత పుణ్యక్షేత్రంగా అన్నవరం

- ఈఓ ఆదేశాలతో చెత్త నుంచి ప్లాస్టిక్‌ను వేరు చేస్తున్న వైనం
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్లాస్టిక్‌ను నిషేధించాలంటున్న భక్తులు

అన్నవరం:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం దేవస్థానంలో ప్లాస్టిక్‌తో తయారైన సంచులు, బాటిళ్లు తదితర వాటిని చెత్త నుంచి వేరు చేస్తున్నారు. గతంలో మొత్తం చెత్తంతా కలిపి డంప్ చేసేవారు. అయితే ఈఓ జితేంద్ర గత నెలలో బాధ్యతలు స్వీకరించిన తరువాత వివిధ విభాగాలను పరిశీలిస్తూ ప్రసాద తయారీ విభాగంలోకి వెళ్లగా అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలు కూడా ఇతర చెత్తతో కలిసిపోయి ఉండడం గమనించారు. వెంటనే వాటిని వేరు చేయాలని ఆదేశించి ప్లాస్టిక్ వ్యర్థాలను విడిగా సేకరించి తగలబెట్టాలని ఆదేశించారు. అప్పటి నుంచి దేవస్థానంలో చాలా విభాగాలలో ఈ విధానాన్ని అవలంబిస్తున్నారు. సప్తగోకులంలో అయితే భక్తులు తమ ప్లాస్టిక్ సామగ్రిని వేసేందుకు ప్రత్యేకంగా ఒక సంచిని ఏర్పాటు చేశారు.

రోజుకు రెండు టన్నుల చెత్త..అందులో ట్రాక్టర్ లోడు ప్లాస్టిక్ వస్తువులు...

శ్రీ సత్యదేవుని దర్శించేందుకు ప్రతి రోజూ వేలాది మంది భక్తులు రత్నగిరికి వస్తుంటారు. వీరు కొనుగోలు చేసే పూజా ద్రవ్యాల (కొబ్బరికాయలు, అరటిపళ్లు, తదితర వస్తువులు)ను ప్లాస్టిక్ సంచుల్లోనే ఇస్తుంటారు. వాటర్ బాటిళ్లు, అర లీటర్, అంత కన్నా ఎక్కువ పరిమాణం ఉన్న కూల్‌డ్రింక్ బాటిల్స్, ఫ్యాన్సీ షాపులలో వినియోగించే ప్లాస్టిక్ సంచులు, క్యాంటీన్లలో మంచినీరు కాఫీ, టీలతో ఇచ్చే ప్లాస్టిక్ గ్లాసులు ఇవన్నీ కలిపి రోజుకు ఓ ట్రాక్టర్ లోడు అవుతున్నాయి. వీటికి తోడు దేవస్థానంలోని వ్రతాల విభాగం, ఇతర విభాగాలలో వచ్చే తమల పాకులు, పత్రి, వాడేసిన పూలు మొదలైనవి మరో రెండు ట్రాక్టర్లవుతాయి. ఇవన్నీ కలిపి రోజుకు సుమారుగా రెండు టన్నులకుపైగా చెత్త పోగవుతుంది. వీటిని కొండ దిగువన దూరంగా తీసుకువచ్చి మండపం రోడ్డులో డంప్ చేస్తున్నారు.




ప్లాస్టిక్ వస్తువుల కోసం శ్రీగోకులంలో ఏర్పాటు చేసిన బ్యాగ్

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్లాస్టిక్‌ను నిషేధించాలి

ప్లాస్టిక్ సంచులు, వస్తువులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్లాస్టిక్‌ను నిషేధించాలని భక్తులు కోరుతున్నారు. ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా పేపర్ లేదా గుడ్డతో తయారు చేసిన సంచులు ఉపయోగిస్తే మంచిదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఉపయోగించిన వాటర్ బాటిళ్లు, ఇతర ప్లాస్టిక్ వస్తువులను వేసేందుకు దేవస్థానంలో పలుచోట్ల ప్రత్యేకంగా డబ్బాలు ఏర్పాటు చేయాలని కూడా కోరుతున్నారు. ఈ దిశగా ఈఓ జితేంద్ర చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



అన్నవరం దేవస్థానం



దేవస్థానంలో ప్లాస్టిక్‌ను నిరోధించినట్లు ప్రకటన

సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలి : కలెక్టర్

- మద్యం విక్రయాల నిషేధంపై స్పష్టమైన ఆదేశాలు
- నిఘాకు సీసీ ,డ్రోన్ కెమేరాలు, వైర్‌లెస్ సెట్లు ఏర్పాటు
- అదనపు బందోబస్తుకు ఎస్పీతో మాట్లాడుతానన్న కలెక్టర్

సఖినేటిపల్లి (రాజోలు):

అంతర్వేది పుణ్యక్షేత్రంలో ఈ నెల 24వ తేదీ నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకూ జరగనున్న శ్రీలక్ష్మీ నృసింహస్వామివారి వార్షిక దివ్య తిరు కల్యాణ మహోత్సవాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా హితవు పలికారు. విధుల్లో అలసత్వం వహిస్తే సహించబోమని హెచ్చరించారు. గురువారం శ్రీ స్వామివారి ఆలయ ప్రాంగణంలో ఉత్సవాల ఏర్పాట్లపై శాఖల వారీగా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత దేవస్థానం పరంగా భక్తుల సౌకర్యాలకు తీసుకుంటున్న చర్యలను ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మాచిరాజు లక్ష్మీనారాయణ కలెక్టర్‌కు వివరించారు. సీసీ, డ్రోన్ కెమేరాలతో సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ఆర్డీఓ రమణ మాట్లాడుతూ పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సీసీ కెమేరాలు, అనౌన్స్‌మెంట్ సెంటర్లు ఏయే ప్రాంతాల్లో ఎక్కడెక్కడ పెడుతున్నారంటూ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీనారాయణ, రాజోలు సీఐ క్రిష్టాఫర్‌లను కలెక్టర్ ప్రశ్నించారు. కల్యాణం జరిగే చోట, సముద్ర స్నానాల రేవు వద్ద తీసుకునే భద్రతా చర్యలపై 21వ తేదీలోగా నివేదికను ఇవ్వాలని ఆదేశించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో మొబైల్స్ పనిచేయవని...టెలిఫోన్ శాఖ ద్వారా ప్రత్యేక టవర్ ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకూ తీర్థంలో ఎక్కడా మద్యం విక్రయాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖను కలెక్టర్ ఆదేశించారు. పారిశుద్ధ్యంపై తీసుకుంటున్న చర్యలపై అమలాపురం డీఎల్పీఓ యజ్ఞనారాయణ కలెక్టర్‌కు వివరించారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ రవికుమార్, జలవనరుల శాఖ ఎస్ఈ కృష్ణారావులు సంయుక్తంగా భక్తులకు తాగునీటి సౌకర్యాలపై తీసుకుంటున్న చర్యలను వివరించారు. సాగరసంగమం వద్ద 70 మంది గజ ఈతగాళ్లను, నాలుగు స్పీడ్ బోట్లను సమకూరుస్తున్నట్టు బోట్స్ సూపరింటిండెంట్, మత్స్యశాఖ వివరించారు. కల్యాణం జరిగే పరిసర ప్రాంతాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఆరు ఏర్పాటు చేయాలని కలెక్టర్, అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీనారాయణకు సూచించారు. భక్తులకు పంపిణీ చేయాల్సిన అక్షింతలను పోలీసులే తీసుకొస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంలో తాను కూడా ఏకీభవిస్తున్నానని ఎమ్మెల్యే సూర్యారావు అన్నారు.డ్వామా పీడీ రాజకుమారి, ఎండోమెంట్స్ డీసీ రమేష్, మాజీ డిప్యూటీ స్పీకర్ ఏవీ సూర్యనారాయణ రాజు, ఎంపీపీలు పప్పుల లక్ష్మీ సరస్వతి, జి.గంగాభవానీ, జెడ్పీటీసీ సభ్యురాలు రావి దుర్గ ఆలేంద్రమణి, సర్పంచులు భాస్కర్ల గణపతి, చొప్పల చిట్టిబాబు, కాకి లక్ష్మీదేవి, ఎంపీడీఓ త్రిసూలపాణి పాల్గొన్నారు.



కలెక్టర్‌కు దేవస్థానం తరఫున తీసుకుంటున్న చర్యలను వివరిస్తున్న అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీనారాయణ

గానసభ సంగీత సేవలు ఆదర్శనీయం

కాకినాడ కల్చరల్: సరస్వతీ గానసభ చేస్తున్న సంగీత సేవలు ఆదర్శనీయమని సంగీత విద్వాంసురాలు పెద్దాడ సూర్యకుమారి అన్నారు. స్థానిక సూర్యకళా మందిర్‌లో సరస్వతీ గానసభ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన త్యాగరాజ ఆరాధనోత్సవాలను గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గానసభ గౌరవ అధ్యక్షుడు బాదం మాధవరావు మాట్లాడారు. తదుపరి కర్ణాటక సంగీత విద్వాంసురాలు పెద్దాడ సూర్యకుమారి శిష్య బృందం త్యాగరాజ కీర్తనలు ఆలపించి శ్రోతలను అలరించారు. గానసభ అధ్యక్షుడు కొమ్మురెడ్డి శ్రీ రామనర్సింగరావు, ఉపాధ్యక్షులు ఎల్.శేషుకుమారి, కార్యదర్శి రంగనాధరావు, జాయింట్ సెక్రెటరి సీతారామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో జిల్లా స్థాయి క్రీడలు ప్రారంభం

గంగవరం (రంపచోడవరం) : క్రీడాకారులు గెలుపు ఓటములను స్ఫూర్తిగా తీసుకోవాలని రంపచోడవరం ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి అన్నారు. గంగవరం మండలం కొత్తాడ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో మూడు రోజులుపాటు నిర్వహించనున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే రాజేశ్వరి గురువారం ప్రారంభించారు. కేజీబీవీ ప్రత్యేకాధికారి పద్మావతి అధ్యక్షతన జరిగిన క్రీడోత్సవాలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ క్రీడల్లో రాణిస్తూ విద్యలోనూ మంచి ప్రతిభను కనపరచాలన్నారు. ఎంపీపీ తీగల ప్రభ, జెడ్పీటీసీ పాము సూర్యకాంతం, ఎంపీటీసీ వరలక్ష్మి తదితరులు ప్రసంగిస్తూ కొత్తాడలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. క్రీడా జ్యోతిని ప్రజ్వలన చేసి స్పోర్ట్స్ మీట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. 400 పరుగులో ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన ఎం.కమల (కొత్తాడ), ఎ.అనిత (కోటనందూరు), ప్రవల్లిక (కొత్తాడ) విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు అందించారు. జీసీడీఓ విజయదుర్గదేవి, ఎస్ఎస్ఎం ఏఎంఓ వెంకట్రావ్, ఏపీఓ దేవుడు, ఎంఈఓ మల్లేశ్వరరావు, పీడీలు సుదర్శన్, పోతురాజు, సుజిన్, చిన్నారావు జిల్లాలోని కేజీబీవీలకు చెందిన 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడాకారుల మార్చ్‌పాస్ట్



ఆశీర్వచనం


కర్రేవాండ్లపల్లెలో వేదపండితుల ఆశీర్వచనాలు

• అల్లాహ్..


ముస్లిం మత పెద్దలతో ప్రార్థన

• దీవెనలు


జగనన్నకు ఆశీర్వచనాలు

కొండంత భరోసా


కొత్తపల్లెలో నవరత్నాలను వివరిస్తూ..

హాయ్ అన్నా


అన్నతో కరచాలనం చేయాలని..


ఆరోగ్యం జాగ్రత్త : తాతతో మనవడు


ఏమైందమ్మా : కష్టాలు తెలుసుకుంటూ..


నేనున్నా : ఆప్యాయంగా పలకరిస్తూ..


అధైర్యపడొద్దు : పెద్దూరులో ఓదార్పు


అవ్వా..! పింఛనొస్తోందా? : ఊటుపల్లె వద్ద..


ఆత్మీయ స్పర్శ: ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ..

నవ వసంతం


ప్రజా సంకల్పం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం పెద్దూరులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అభిమానులు


అనుబంధం
కర్రేవాండ్లపల్లె సమీపంలో జగనన్నతో చెల్లెమ్మలు

బిడ్డల చదువు గురించి చీకూచింతా అక్కర్లేదు.. చదువు భారం నాదే..
చెల్లెమ్మ ముఖంలో సంతోషం

బియ్యం గింజలకూ చాలని పింఛను మొత్తాన్ని పెంచి వృద్ధాప్యంలో ఆసరా ఇస్తా.
మనుమడి మాటతో అవ్వ గుండెలో ఆనందం

ఖరీఫ్ వస్తుందంటే సాగు పెట్టుబడికి రుణమెవరిస్తారని బెంగ పడక్కర్లేదు.. ముందుగానే ఇందుకవసరమైన సొమ్ము చెల్లిస్తాం..
జననేత హామీతో అన్నదాత మోమున దరహాసం

కంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీం రద్దు చేస్తాం. ఉద్యోగ విరమణ తర్వాత ధైర్యంగా బతకవచ్చు.. *ఉద్యోగులందరిలో చిగురించిన కొత్త ఆశ*

చిత్తూరులో సహకార పాలడెయిరీని అధికారంలోకి రాగానే తెరిపిస్తాం *పాడిరైతుల్లో..సంస్థ కార్మికుల బతుకుల్లో పాలు పొంగించే కబురు*

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో అన్ని వర్గాలూ తమ గోడును వెళ్లబోసుకుంటున్నాయి. వారందర్నీ ఊరడిస్తూ జగనన్న చెబుతున్న మాటలు ఆశలు నింపుతున్నాయి. ఆనందాన్ని పంచుతున్నాయి. పాదయాత్ర గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో కొనసాగింది.

దివ్యమైన ఊరట


దివ్యాంగుడికి భరోసా ఇస్తున్న జననేత

• నీవెంటే


పెద్దూరులో జననేతతో కలసి నడుస్తున్న ముస్లిం

• కోలాహలం


పుంగనూరు నియోజకవర్గం కర్రేవాండ్లపల్లెలో 'సంకల్పానికి' ఆత్మీయ స్వాగతం


Praja Sankalpa Yaatra

హెల్త్ కార్డు చెల్లడంలేదన్నా..



'అయ్యా..! నా భర్త రఘు, నేను కలికిరి టమాట మార్కెట్‌లో దినసరి కూలీలుగా పనిచేస్తున్నాం. మాకు ముగ్గురు కుమార్తెలు. ఆఖరి బిడ్డ సంధ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ అనారోగ్యానికి గురైంది. చెన్నైకి తీసుకెళ్లాం. లివర్ సంబంధిత వ్యాధి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. బతికున్నంత కాలం మందులు వాడాలని చెప్పారు. ఇప్పటికే నాలుగు లక్షల దాకా అప్పుచేసి ఖర్చుచేశాం. ఎన్టీఆర్ హెల్త్ కార్డు ఉన్నా చెల్లకుండా పోయింది' అంటూ కలికిరి మాదిగపల్లెకు చెందిన నిర్మల జగన్‌మోహన్ రెడ్డి ఎదుట కన్నీళ్లు పెట్టారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తానే అన్ని ఆపరేషన్లు ఆరోగ్యశ్రీకి వర్తించేలా చూస్తామని జననేత హామీ ఇచ్చారు. – పలమనేరు

మేము సైతం..



సంకల్పయాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది. మహానేత కుటుంబంపై ఉన్న అభిమానం పలువురిని జగనన్న వెంట నడిపిస్తోంది. పుంగనూరు మున్సిపల్ కౌన్సిలర్ ఎస్ఎం నయాజ్ తన బుల్లెట్ వాహనానికి వైఎస్సార్‌సీపీ జెండా కట్టుకుని యాత్రలో పాల్గొంటున్నారు. జిల్లాలోకి పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి జననేత వెంటే ఉంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. – పలమనేరు

సంకల్ప దారిలో..



ప్రజాసంకల్పయాత్ర దారిపొడవునా వైఎస్సార్‌సీపీ పతాకాలు రెపరెపలాడాయి. సదుం మండల సరిహద్దు నుంచి కిలోమీటరు పొడవున మహిళలు పార్టీ పతాకాలతో రోడ్డుకిరువైపులా నడిచిరావడం కన్పించింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సదుం మండల సరిహద్దులోకి రాగానే పెద్దసంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు జననేతకు ఘన స్వాగతం పలికారు. – బి.కొత్తకోట

ఎలా బతికేదయ్యా?

తిరుమల, తిరుపతి దేవస్థానాల్లో తాత్కాలిక, అవుట్ సోర్సింగ్ పద్ధతిన వందలాది మంది సంభావన ఉద్యోగులు దినసరి వేతనాలతో పనిచేస్తున్నారు. 25 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం నెలకు రూ.10 వేలు ఇస్తున్నారు. కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఉద్యోగ భద్రత లేదు. మాకు న్యాయం జరిగేలా చూడాలి' అంటూ పలువురు అర్చకులు ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి సమీపంలో పాదయాత్రగా వస్తున్న జననేతతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. – పలమనేరు

'గుండె'నిండా ప్రేమతో..





'రైతు కుటుంబంలో పుట్టా. నేల తల్లినే నమ్ముకున్నా. వర్షాలు లేక పంటలు పండలేదు. తీవ్ర అవస్థలు పడ్డాం. అలాంటి సమయంలోనే నా గుండెకు జబ్బు చేసింది. లక్షల రూపాయలు పెట్టి వైద్యం చేయించుకునే స్థోమత లేక ప్రాణంపై ఆశలు వదులుకున్నా. మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ కొండంత అండనిచ్చింది. ఒక్క పైసా ఖర్చుకాకుండానే ప్రాణాలు నిలబెట్టింది. రాజన్న బిడ్డ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రగా వస్తున్నాడని తెలిసి ఆయన అభిమానులకు దాహం తీర్చాలని అనుకున్నా. 2009 వాటర్ బాటిళ్లను నా భార్య అమరావతితో కలిసి పంపిణీ చేస్తున్నా'నని కురబలకోట మండలం కొత్తపల్లెకి చెందిన రవీంద్రారెడ్డి తెలిపారు. – తిరుపతి మంగళం